# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 199 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | సోమవారం 08 సెప్టెంబర్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 199 08-09-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-



## మెడికల్ కళాశాలలపై వైసిపి తప్పుడు ప్రచారం
### మంత్రి కందుల దుర్గేష్



అమరావతి సెప్టెంబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

మెడికల్ కళాశాలలపై వైసిపి తప్పుడు ప్రచారం చేస్తోందని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పిపిపి విధానం ద్వారా నిర్మిస్తున్న భవనాల నిర్మాణాల్లో వేగం పెరుగుతుందన్నారు. నిర్మాణం పూర్తయిన అనంతరం కాలేజీలపై నియంత్రణ, యాజమాన్య హక్కు రాష్ట్ర ప్రభుత్వానిదేనని మంత్రి

- తరువాయి 2లో..



ఆదివారం రాత్రి 9:50 గంటలకు మొదలు రాత్రి 1:31 గంటలకు ముగింపు

# ఆకాశంలో అద్భుతం..

### భారత్ లో ప్రారంభమైన సంపూర్ణ చంద్రగ్రహణం

ఆకాశంలో ఓ అద్భుతమైన ఖగోళ పరిణామం చోటుచేసుకుంది. భారతదేశ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సంపూర్ణ చంద్రగ్రహణం ప్రారంభమైంది. ఈ గ్రహణం సమయంలో చంద్రుడు కొన్నిచోట్ల పూర్తి ఎరుపు రంగులో దర్శనమివ్వనుండటం విశేషం. దీన్నే ఖగోళ శాస్త్ర పరిభాషలో 'బ్లడ్ మూన్' అని పిలుస్తారు. భారత కాలమానం ప్రకారం ఆదివారం రాత్రి 9 గంటల 50 నిమిషాలకు ఈ చంద్రగ్రహణం మొదలైంది. ఇది అర్ధరాత్రి దాటి సోమవారం తెల్లవారుజామున 1 గంట 31 నిమిషాల వరకు కొనసాగుతుందని నిపుణులు తెలిపారు. సుమారు మూడున్నర గంటల పాటు ఈ గ్రహణం వీక్షించేందుకు అవకాశం ఉంది. దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలు ఈ ఖగోళ అద్భుతాన్ని ఆసక్తిగా తిలకిస్తున్నారు. ముఖ్యంగా బ్లడ్ మూన్ దృశ్యంపై ప్రజల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. గ్రహణం ప్రారంభం నుంచి ముగిసే వరకు చంద్రుడి స్థితిలో మార్పులను గమనించవచ్చు.







- సవాళ్లున్నా సంక్షేమం- అడ్డంకులను అధిగమించి అభివృద్ధి.
- సూపర్ సిక్స్ పథకాల సూపర్ హిట్... మేనిఫెస్టో హామీల అమల్లో బెస్ట్
- సుపరిపాలనతో బ్రాండ్ ఇమేజ్-పెట్టుబడులకు భరోసా
- అన్ని వర్గాలకు బాసటగా కూటమి పాలన
- 15 నెలల పాలనా విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా అనంతలో ఎన్డీఏ మీటింగ్
- 10వ తేదీ సాయంత్రం అనంతలో సూపర్ సిక్స్-సూపర్ హిట్ బహిరంగ సభ

### సూపర్ సిక్స్ సూపర్ హిట్‌పై అనంతపురంలో
# కూటమి మహాసభ

అమరావతి సెప్టెంబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

సూపర్ సిక్స్ విజయంపై రాష్ట్రంలో కూటమి పార్టీలు భారీ బహిరంగ సభను నిర్వహించనున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చాక కూటమి తొలిసారి ఉమ్మడి సభ నిర్వహిస్తోంది. డబుల్ ఇంజన్ సర్కార్ 15 నెలల పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లేలా అనంతపురంలోని ఇంద్రప్రస్థనగర్ లో ఈ సభను నిర్వహించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎన్డీఏ కూటమి తొలి ఉమ్మడి సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ అగ్ర నేతలు పీవీఎన్ మాధవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్ తదితరులు హాజరు కానున్నారు. ఈ నెల 10వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు జరిగే ఈ భారీ బహిరంగ సభకు

- తరువాయి 2లో..




### దసరా సందర్భంగా
# విజయవాడ ఉత్సవ్!

**22 నుంచి వేడుకలు**

**సినీ, సంగీత, సాంస్కృతిక, క్రీడోత్సవాలు**

**12 ఏళ్ల తర్వాత మళ్లీ ఎగ్జిబిషన్ ఆరంభం**

విజయవాడ సెప్టెంబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)




దసరా సందర్భంగా విజయవాడ ఉత్సవ్ పేరుతో సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 2 వరకు విజయవాడ నగరంలో పెద్దఎత్తున వేడుకలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. పర్యాటకానికి జవసత్వాలు అందించేలా.. ఈ వేడుకలను నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించారు. ప్రముఖ సినీ, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ శ్రేయాస్ మీడియా ఆధ్వర్యంలో విజయవాడలోని కృష్ణానదీ తీర ప్రాంతం, తుమ్మలపల్లి కళాక్షేత్రం, గొల్లపూడిలోని ఎగ్జిబిషన్ మైదానం, ఘంటసాల సంగీత కళాశాల, ఇందిరాగాంధీ మైదానాల్లో సినీ, సంగీత, సాంస్కృతిక,

- తరువాయి 2లో..

# త్వరలో 2 ఎంసిహెచ్ బ్లాక్‌లు సిద్ధం
### మంత్రి సత్యకుమార్ యాదవ్



అమరావతి సెప్టెంబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

గర్భిణులు, నవజాత శిశువుల మరణాలు తగ్గించేందుకు త్వరలో రెండు ఎంసిహెచ్ (మదర్ అండ్ చైల్డ్ కేర్) బ్లాక్‌లు గుంటూరు, కాకినాడ జిజిహెచ్‌లలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు వైద్యారోగ్యశాఖ మంత్రి వై సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఈ బ్లాక్‌లలో వైద్య సేవలు అందించేందుకు రూ.51.33 కోట్లతో పరికరాలు, సామగ్రి కొనుగోలు చేయడానికి అనుమతినిచ్చినట్లు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

గుంటూరు

- తరువాయి 2లో..

# కోయంబత్తూరు పారిశ్రామికవేత్తలతో మంత్రి లోకేశ్ భేటీ

- కోయంబత్తూరులో పర్యటించిన మంత్రి నారా లోకేశ్
- స్థానిక పారిశ్రామికవేత్తలతో ప్రత్యేక సమావేశం
- పరిశ్రమలకు సింగిల్ విండో అనుమతుల హామీ
- లాజిస్టిక్స్ హబ్‌గా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్
- డీపీఆర్‌తో వస్తే చాలు.. మిగతా బాధ్యత ప్రభుత్వానిదేనని వెల్లడి

రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ కోయంబత్తూరు చేరుకున్నారు. కోయంబత్తూరు ఎయిర్ పోర్టులో తమిళనాడు బీజేపీ నేత అమర్




- తరువాయి 2లో..

## క్వాంటమ్ కంప్యూటింగ్‌కు
# కమిటీల ఏర్పాటు

అమరావతి సెప్టెంబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)




అమరావతి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ (ఎక్యూసిసి) అనుబంధ కార్యక్రమాలకు అపెక్స్ కమిటీ, నిపుణుల కమిటీలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్‌శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. చెన్నై ఐఐటి డైరెక్టర్ వి కామకోటి ఛైర్మన్‌గా 13 మంది ఈ రంగంలోని నిపుణులతో అపెక్స్ కమిటీ ఏర్పాటు చేశారు.

- తరువాయి 2లో..

### సూపర్ సిక్స్ - సూపర్ హిట్ బహిరంగ సభ ఏర్పాట్లపై విస్తృత సమీక్ష చేసిన
# మంత్రుల బృందం

అనంతపురం సెప్టెంబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఈ నెల 10న సూపర్ సిక్స్ – సూపర్ హిట్ విజయోత్సవసభ నిర్వహణకు సంబంధించి ప్రస్తుతం జరుగుతున్న ఏర్పాట్లపై రాష్ట్ర మంత్రులు, కూటమి ప్రభుత్వ నాయకులు , జిల్లా కలెక్టర్, ఎస్పీ మరియు ముఖ్య నాయకులు స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆదివారం సాయంత్రం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.లి లిఈకార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక వాణిజ్య పనులు మరియు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్, రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్,లి లిరాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే దేవినేని ఉమా, సి.ఎం. పర్యటనల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్, రాయదుర్గం ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటివెంకటేశ్వర ప్రసాద్,లి



- తరువాయి 2లో..




## ఇఐపిఎల్ ఆయిల్ ట్యాంక్‌పై పిడుగు
### భారీగా ఎగిసిన మంటలు

విశాఖపట్నం సెప్టెంబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

విశాఖ పారిశ్రామిక ప్రాంతంలోని ఈస్ట్ ఇండియా పెట్రోల్ కంపెనీ లిమిటెడ్ (ఇఐపిఎల్) ఆయిల్ ట్యాంక్‌పై ఆదివారం పిడుగుపడింది. దీంతో, ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. స్థానికులు తీవ్ర భయాందోళనకు లోనయ్యారు. పక్కనే హెచ్‌పిసిఎల్ విశాఖ రిఫైనరీ కూడా ఉండడంతో ఏం జరుగుతుందోనన్న ఆందోళన అందరినీ వెంటాడింది. కంపెనీ యాజమాన్యం ఫైర్ సైరన్‌ను మోగించడంతో హెచ్‌పిసిఎల్ విశాఖ రిఫైనరీ అగ్నిమాపక శకటాలు హుటాహుటిన తరలివచ్చి మంటలను అదుపు చేశాయి. ప్రమాద విషయం తెలుసుకున్న విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, ఎసిపి కాళిదాసు, సిఐ గొలగాని అప్పారావు సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. పరిస్థితి అదుపులోకి వచ్చిందని తెలిపారు. ఈ ప్రమాద ఘటనపై రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పందించారు. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.

### మరోసారి ఢిల్లీకి
# నారా లోకేష్ !

న్యూఢిల్లీ సెప్టెంబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



నారా లోకేష్ మరోసారి ఢిల్లీకి వెళ్తున్నారు. గత వారమే ఆయన ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి మోడీతో దాదాపుగా గంట సేపు చర్చలు జరిపి వచ్చారు. అయితే ఈ సారి ఢిల్లీకి వెళ్లేది కేంద్రమంత్రులతో సమావేశానికి కాదు. ఉపరాష్ట్రపతి ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికల్లో ఎంపీలను సమన్వయం చేయడానికి వెళ్తున్నారు. ఎన్డీఏ కూటమి తరపున కీలక బాధ్యతలు తీసుకోనున్నారు. అంతకు ముందు కోయంబత్తూరు వెళ్లారు. అక్కడ ఓ నేషనల్ మీడియా చానల్ నిర్వహిస్తున్న కాంక్లేవ్ లో పాల్గొంటారు. అక్కడి నుంచి ఢిల్లీకి వెళ్తారు. నారా లోకేష్ జాతీయస్థాయిలో తెలుగుదేశం పార్టీ ప్రజెన్స్ ను.. బలంగా చూపిస్తున్నారు. ఎన్డీఏ కూటమిలో కేవలం ఓ పార్టీగానే కాకుండా.. కూటమి బలాన్ని చాటే విషయంలో తనదైన పాత్ర పోషిస్తున్నారు. ఇది బీజేపీ జాతీయ నాయకత్వాన్ని కూడా ఆకర్షిస్తోంది. నారా లోకేష్ నాయకత్వం వ్యూహాత్మకం, హడావుడి లేకుండా.. ఎంత అవసరమో అంత మేర వ్యూహాలు అమలు చేయడం వారిని అబ్బుర పరుస్తోంది. అందుకే ప్రధానమంత్రి నారా లోకేష్.. టీడీపీకి.. నేషనల్ ఫేస్‌గా నారా లోకేష్‌ను ప్రశంసిస్తున్నారు. చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు %౩% నారా లోకేష్ ఆ అంశాన్ని జాతీయ స్థాయి చర్చనీయాంశంగా చేయడంలో కీలక పాత్ర పోషించారు. జాతీయ మీడియాలో బలమైన వాదనలు వినిపించారు. జాతీయ పార్టీ నేతలతో మంచి సంబంధాలు ఏర్పాటు చేసుకున్నారు. తండ్రికి తగ్గ కుమారుడని.. రాజకీయాలను ఆయనదైన శైలిలో బ్యాలెన్స్ చేస్తున్నారన్న ప్రశంసలు ఇతర పార్టీల నేతల నుంచి వస్తున్నాయి.



# సభా నిర్వహణ ఏర్పాట్ల సమీక్షలో మంత్రులతో ఎమ్మెల్యే అయితాబత్తుల

అనంతపురం సెప్టెంబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)
సూపర్ సిక్స్ - సూపర్ హిట్ విజయోత్సవసభ నిర్వహణకు సంబంధించి అనంతపురం జిల్లా " వెంకటాపురం " మాజీ మంత్రి, అనంతపురం ఎమ్మెల్యే వ రిటాల సునీత స్వగృహంలో మంత్రులతో కలిసి అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు సమావేశమయ్యారు.. సమావేశంలో అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు రెవెన్యూమంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ ఉన్నారు.

# లోపభూయిష్టమైన చట్టాలవల్లే కోర్టుల్లో కేసులు పెరుగుతున్నాయ్

## కార్యనిర్వాహక వ్యవస్థ సహజ న్యాయ సూత్రాలను పాటించాలి సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ స్పష్టీకరణ

దిల్లీ: తొందరపాటుతో చేస్తున్న లోపభూయిష్టమైన చట్టాలవల్లే కోర్టుల్లో కేసులు పెరుగుతున్నాయని సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ అభిప్రాయపడ్డారు. చట్టాలను లోపరహితంగా తీర్చిదిద్దడానికి భాగస్వాములందరితో సంప్రదించాలని సూచించారు. దురదృష్టవశాత్తూ ఇటీవలి కాలంలో ఈ కసరత్తు తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. 'క్షేత్రస్థాయి వాస్తవాలు, రాజ్యాంగ సవరణలు, చట్టాల ప్రభావాలను ఎప్పటికప్పుడు అంచనా వేయాల్సి ఉంది. చట్టాలు అమల్లోకి వచ్చిన దశాబ్దాల తర్వాతైనా ఏ సవరణలు నిజంగా ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకొచ్చాయన్న అంశాన్ని నిపుణులు, మేధావులు విశ్లేషించాలి.

దీనిద్వారా ఆ మార్పులు కేవలం లాంఛనప్రాయంగానే ఉన్నాయా.. వ్యవస్థ ఉద్దేశాన్ని నెరవేర్చాయా.. వాటిని తదుపరి సవరించాల్సిన అవసరం ఉందా.. అని నిర్ధారించుకోవాల్సి ఉంది' అని అభిప్రాయపడ్డారు. తమిళనాడులోని కట్టన్‌కులత్తూర్‌లో ఉన్న ఎస్‌ఆర్‌ఎం స్కూల్




ఆఫ్ లాలో శనివారం 'లెక్స్‌పోజియం 2025- ద క్రాడిల్ ఫర్ ఫ్యూచర్ జ్యూరిస్ట్స్' పేరుతో నిర్వహించిన జాతీయ కాంక్లేవ్‌లో ఆయన కీలకోపన్యాసం చేశారు. ఈ కాంక్లేవ్‌లో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కరోల్, మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యు.యు.లలిత్, సీనియర్ న్యాయవాది, ఎంపీ అభిషేక్ మను సింఘ్వి పాల్గొన్నారు.

### మౌలిక వసతుల బాధ్యత ప్రభుత్వాలదే..

న్యాయ వ్యవస్థలో మౌలిక వసతులను బలోపేతం చేసి ప్రజల అవసరాలను తీర్చేలా కోర్టులను మలచాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని జస్టిస్ ఎన్.వి.రమణ స్పష్టం చేశారు. 'సకాలంలో ఖాళీలను భర్తీ చేసి, ప్రాసిక్యూటర్లను నియమించడంపైనే న్యాయ వ్యవస్థ సమర్థత ఆధారపడి ఉంటుంది. మనం ఇప్పుడు పరిపాలనా జోక్యం అతిగా ఉన్న కాలంలో నివసిస్తున్నాం. పేలవంగా రూపొందించిన అతి నిబంధనలు ఎక్కువ వివాదాలను సృష్టిస్తున్నాయి. ఈ సంస్కృతే కేసుల పెండింగ్ భారాన్ని పెంచుతోంది. ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు కార్యనిర్వాహక వ్యవస్థ సహజ న్యాయ సూత్రాలను పాటించాలి. లేదంటే ప్రజలకు కోర్టులను ఆశ్రయించడం మినహా మరో గత్యంతరం ఉండదు' అని పేర్కొన్నారు.

### ప్రాసిక్యూషన్లకు స్వతంత్రత కల్పించాలి

'ప్రస్తుత నేర న్యాయ వ్యవస్థలో విచారణ ప్రక్రియే శిక్షగా మారింది. దీన్ని సరిదిద్దడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నుంచే సంస్కరణలు మొదలుపెట్టాలి. వారికి సంపూర్ణ స్వతంత్రతనిచ్చి కోర్టులకే జవాబుదారీగా ఉండేలా చూడాలి. తప్పులకు పోలీసులనూ జవాబుదారీ చేయాలి. లేదంటే తప్పుగా, నిదానంగా జరిగే దర్యాప్తులు అమాయక ప్రజల అనవసర నిర్బంధానికి దారితీస్తాయి. స్వాతంత్ర్యోద్యమ కాలంలో గాంధీ, నెహ్రూ, అంబేద్కర్, టంగుటూరి ప్రకాశం, పటేల్, సి.రాజగోపాలాచారి.. వలస పాలకుల అన్యాయానికి వ్యతిరేకంగా దేశాన్ని జాగృతం చేశారు. న్యాయవాదులైన వీరంతా దేశం కోసం నిర్వహించిన పోరాటంలో తమ స్వేచ్ఛను త్యాగం చేశారు.

స్వాతంత్ర్యానంతరం రాజ్యాంగ రచన, శాసన వ్యవస్థల రూపకల్పనలోనూ న్యాయవాదులు కీలకపాత్ర పోషించారు. న్యాయ వ్యవస్థపై ఉన్న గురుతర బాధ్యతను వారి వారసత్వం గుర్తు చేస్తోంది. కానీ ప్రస్తుత రోజుల్లో శాసన వ్యవస్థలోకి కొద్దిమంది న్యాయవాదులే ప్రవేశిస్తున్నారు. ప్రస్తుతం ఎదుటివారి దురదృష్టాన్ని లాభదాయకంగా మార్చుకుంటున్నారన్న విమర్శలు ఎదురవుతున్నాయి. ఫీజు కోసం వాళ్లు ఒక కారణాన్ని సృష్టిస్తారని.. ఎంత చెడులోనైనా మెరిట్స్‌ను, ఎంత మంచిలోనైనా లోపాలను చూపుతారని, 5 రూకలు ఈ రోజు నేరస్థుణ్ని సృష్టిస్తే.. పది రూకలు రేపు వారి మరకను చెరిపేస్తాయన్న నానుడి ఉంది. న్యాయవాదులు ఆర్థిక ప్రయోజనాలకు అతీతంగా పనిచేయాలి' అని జస్టిస్ ఎన్.వి.రమణ సూచించారు.

### వైవిధ్యానికి ప్రాధాన్యమివ్వాలి

'ధర్మాసనాల్లో వైవిధ్యం, సమ్మిళితం ఉండాలి. 75 ఏళ్ల సుప్రీంకోర్టు చరిత్రలో ఇప్పటివరకూ 11 మంది మహిళలే న్యాయమూర్తులు కాగలిగారు. మన వ్యవస్థలు మన సామాజిక స్వరూపాన్ని ప్రతిబింబించాలి. మనకు గొప్ప రాజ్యాంగం ఉన్నా రాజ్యాంగ వ్యవస్థ సమర్థంగా పనిచేయడం లేదు. దాన్ని సరిగా అమలు చేసేలా కృషి చేసి... రాజ్యాంగం లక్ష్యాలను నెరవేర్చేందుకు ప్రయత్నించాలి' అని జస్టిస్ ఎన్.వి.రమణ పిలుపునిచ్చారు.

# సోమవారం జివిఎంసిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

## జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం సెప్టెంబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)
మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, అన్ని జోనల్ కార్యాలయాలలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" 2025 సెప్టెంబర్ 8 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు.



కావున, నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు,హారికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై సెప్టెంబర్ 8 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తెలియచేశారు.



# పరిటాల సునీతను కలిసిన ఎమ్మెల్యే అయితాబత్తుల

అనంతపురం, సెప్టెంబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)
పరిటాల సునీతను అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు కలిశారు. మొదటి సారి అనంతపురం జిల్లా " వెంకటాపురంలో "స్వర్గీయ పరిటాల రవీంద్ర స్వగృహంనకు వెళ్ళిన సందర్భంగా ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావుని మంత్రి MLA పరిటాల సునీత. కుమారుడు పరిటాల శ్రీరామ్ దుశ్శాలువతో సత్కరించారు.

# కర్ణాటకలోని శ్రీ ఆదిచుంచనగిరి క్షేత్రాన్ని సందర్శించిన మంత్రి నారా లోకేశ్..

**పీఠాధిపతి నిర్మలానందనాథ మహాస్వామిజీతో లోకేశ్ ప్రత్యేక భేటీ**
**మఠం ఆధ్వర్యంలో నడుస్తున్న సేవా కార్యక్రమాలపై ఆరా**
**పేద విద్యార్థులకు ఉచిత విద్యనందించే సంవిత్ పాఠశాలల గురించి ఆసక్తి**
**ఏపీలోనూ సంవిత్ స్కూల్ ఏర్పాటు చేయాలని లోకేశ్ విజ్ఞప్తి**
**మంత్రి అభ్యర్థనకు సానుకూలంగా స్పందించి అంగీకరించిన పీఠాధిపతి**





ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు కర్ణాటక రాష్ట్రం మాండ్య జిల్లా నాగమంగల తాలూకాలోని ప్రముఖ సామాజిక, ఆధ్యాత్మిక కేంద్రం శ్రీ ఆదిచుంచనగిరి మహాసంస్థాన మఠాన్ని సందర్శించారు. 18 వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ మఠం జ్ఞానానికి, భక్తికి, సేవకు చిహ్నం. ఈ సందర్భంగా క్షేత్రంలోని శ్రీ కాలభైరవేశ్వర స్వామివారిని దర్శించుకుని మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ ఆదిచుంచనగిరి మహాసంస్థాన మఠం చేపడుతున్న వివిధ సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఆసక్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా, మఠం 72వ పీఠాధిపతి జగద్గురు శ్రీ నిర్మలానందనాథ మహాస్వామిజీ ఆశీర్వాదం పొందారు. మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలలు, మెడికల్ కాలేజ్, హాస్పిటల్, యూనివర్సిటీని మంత్రి నారా లోకేశ్ సందర్శించారు. అనంతరం మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంవిత్ పాఠశాలల గురించి ప్రత్యేకంగా అడిగితెలుసుకున్నారు. పేద విద్యార్థులకు ఎటువంటి ఖర్చు లేకుండా 6వ తరగతి నుండి ఇంటర్ వరకూ అన్ని వసతులతో కూడిన విద్యను అందిస్తున్నాం అని మఠం నిర్వాహకులు తెలిపారు. అంతేకాకుండా ఇంటర్ పూర్తయిన తరువాత ఏ రాష్ట్రంలో డిగ్రీ చదవాలి అనుకున్నా మఠం ఆర్థిక సహాయం అందిస్తుంది అని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో పేద విద్యార్థులకు ఉపయోగపడేలా సంవిత్ పాఠశాల ప్రారంభించాలని మంత్రి నారా లోకేశ్ కోరగా పీఠాధిపతి జగద్గురు శ్రీ నిర్మలానందనాథ మహాస్వామిజీ అందుకు అంగీకరించారు.



# ఎరువులు కొరత లేని జిల్లాలలో పశ్చిమగోదావరి జిల్లా తొలి స్థానంలో ఉంది..

- జిల్లాలో ఎరువులు కొరత లేదు, రైతులు ఏ విధమైన ఆందోళన చెందవలసిన అవసరం లేదు..
- ఉద్దేశపూర్వకంగా ఎరువులు కృత్రిమ కొరతను సృష్టిస్తే తీవ్ర కఠిన చర్యలు ఉంటాయి
- పశ్చిమగోదావరి జిల్లాలో యూరియా కొరత లేకుండా తీసుకున్న చర్యలు అభినందనీయం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం, సెప్టెంబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)
గత బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఎరువుల లభ్యతపై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నందు పశ్చిమగోదావరి జిల్లాలో ఎరువులు కొరత లేకుండా ముందస్తుగా తీసుకున్న చర్యలపై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ని అభినందించారు. తొలుత ముఖ్యమంత్రి ఐవిఆర్ఎస్ ద్వారా సమీకరించిన సమాచారాన్ని జిల్లాల వారీగా ప్రస్తావిస్తూ .. మీ జిల్లాలో యూరియా లభ్యం అవుతుందా? అనే



ప్రశ్నకు పశ్చిమగోదావరి జిల్లాలో 82 శాతం రైతులు అవును అని, యూరియా తగినంతగా సకాలంలో అందిందా? అనే ప్రశ్నకు 78%, అసలు యూరియా దొరకలేదు? అనే ప్రశ్నకు కేవలం 3.5 శాతం సమాధాన రావడం జరిగిందని వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎరువులు కొరతను అధికమించడానికి పశ్చిమగోదావరి జిల్లాలో తీసుకున్న చర్యలను వివరించాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలో ఎరువులు కొరతను అధిగమించడానికి తీసుకున్న ముందస్తు చర్యలను వివరిస్తూ వ్యవసాయ శాఖ ద్వారా అంచనాలను రూపొందించడం జరిగిందని, ఖరీఫ్ సీజన్లో సుమారు ఎంత మేరకు పంట సాగు చేయడం జరుగుతుంది, ఎంత ఎరువులు అవసరం అవుతాయి, గత సంవత్సరాల్లో ఎంత ఎరువుల వినియోగం జరిగింది, తదితర అంశాలను క్రోడీకరించి ముందస్తుగా ఎరువుల అంచనాలను సిద్ధం చేసుకుని ఇండెంట్ ను పంపడం జరిగిందని, దీని కారణంగా నేడు పశ్చిమగోదావరి జిల్లాలో ఎరువులు కొరతను నూరు శాతం అధిగమించడం జరిగిందని తెలిపారు.

# 3.60 కోట్లతో సీసీ డ్రైనేజీకి ఏర్పాట్లు

## ఐటీడీఏ పీవో కట్ట సింహాచలం

**రంపచోడవరం, సెప్టెంబర్ 7 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**



రంపచోడవరం పంచాయితీ పరిధిలో మెయిన్ రోడ్లలో సీసీ డ్రైనేజ్ ఏర్పాటు చేయుటకు 3 కోట్ల 60 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. శనివారం రాత్రి ప్రాజెక్ట్ అధికారి క్యాంపు కార్యాలయంలో ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ రంపచోడవరం గ్రామంలో మారేడుమిల్లి వెళ్లే రహదారి నుండి (దేవీపట్నం) అంబేద్కర్ సెంటర్ సెంటర్ నుండి సబ్ కలెక్టర్ కార్యాలయ మీదుగా సీసీ డ్రైనేజ్ ఏర్పాటు చేయుటకు మూడు కోట్ల 60 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ డ్రైనేజీ ఏర్పాటు చేసిన తర్వాత డ్రైనేజీ సమస్య ఉండదని ఆయన తెలిపారు.అదేవిధంగా రంపచోడవరం గ్రామంలో రోడ్డు వెడల్పులో షాపులు కోల్పోయిన గిరిజనులకు షాపులు ఏర్పాటు చేసే విధంగా సంబంధిత ఉన్నతాధికారులతో సంప్రదించడం జరిగిందని ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి అని ఆయన తెలిపారు.ఏజెన్సీలో గిరిజన రైతులకు స్పెషల్ మైనర్ ఇరిగేషన్ ద్వారా ఇప్పటికే 4,600 ఎకరాలకు సాగునీరు అందించుటకు 11 వర్కులు మంజూరు చేయడం జరిగినది. అందులో ఎనిమిది వర్కులు ఇప్పటికే పూర్తి చేయబడి 3,500 ఎకరాలకు సాగునీరు అందించడం జరిగినది. మిగతా మూడు వర్కులు 1100 ఎకరాలకు గాను ఒక వారంలోగా పనులు పూర్తి చేయబడును. అంతేకాకుండా మరో 6,640 ఎకరాలకు సాగునీరు అందించే విధంగా 3.90 కోట్లుతో 18 వర్క్స్ మంజూరు కోసం ప్రతిపాదనలు పంపించడం జరిగిందని ఆయన తెలిపారు.

# పోలవరంలో యూరియా దిగుమతులు

## వ్యవసాయ అధికారి రాంబాబు

**పోలవరం, సెప్టెంబర్ 7 (తెలుగురాష్ట్రం విలేకరి):**



పోలవరం మండలంలోని కృష్ణారావుపేట, పట్టిసీమ, గూటాల, ప్రగడపల్లి సొసైటీలు గాను క్రిబికో యూరియా 50.46 మెట్రిక్ టన్నులు దిగుమతి అయినది. కావున సాగు రైతులు అందరూ కూడా మీ యొక్క ఆధార్ కార్డును తీసుకుని అవసరం ఉన్న రైతులు మేరకు యూరియా తీసుకు వెళ్లవలసిందిగా కోరడమైనది. సొసైటీ సీఈవో లకు, సేల్స్ మాన్ లకు తహసీల్దార్ బి.సాయి రాజు, మండల వ్యవసాయ అధికారి కె.రాంబాబు యూరియా పంపిణీ రైతులకు సరఫరాకి సంబంధించి సూచనలు చేయడం జరిగింది. మరియు రైతులకు కూడా యూరియా వాడకంపై అవగాహన కల్పించడం జరిగినది యూరియా అధిగా వాడడం వల్ల భూసారానికి దెబ్బతినే అవకాశం ఉన్నది. తక్కువ మోతాదులో యూరియా వినియోగించుకోవడం వల్ల పంట దిగుబడి కూడా పెరుగుతుంది. ముఖ్యంగా రెండవ దఫా మూడో దఫా కి సంబంధించి నానో ఏరియా వాడకం వల్ల ప్రయోజనం కలుగుతుంది. యూరియా గుళికలు రూపంలో వాడడం వల్ల భూమి కేవలం 30 నుంచి 40 శాతం మాత్రమే పంట వినియోగించుకోవడం జరుగుతుంది మరియు భూసారం దెబ్బతింటుంది. నానో యూరియా వాడకం వల్ల దాదాపు మొక్క 80 శాతం వరకు నత్రజని సంగ్రహించడం జరుగుతుంది. మరియు మొక్క ఎదుగుదల కూడా బాగా పెరుగుతుంది. నానో యూరియా వాడకం వల్ల దిగుబడులు పెరుగుతాయి వాయు నీటి నేల కాలుష్యం తగ్గి పర్యావరణాన్ని పరీక్షించడం జరుగుతుంది. ఒక నానో అర లీటర్ బాటిల్ ఒక యూరియా బస్తా తో సమానం యూరియా రవాణా నిల్వ ఖర్చులు తగ్గించుకోవడం జరుగుతుంది. ముఖ్యంగా రైతులకు తెలియజేయునది ఏమనగా అవసరం మేరకు యూరియాని కొనుగోలు చేసి క్షేత్రాల్లో వినియోగించుకోవలసినదిగా తెలియజేస్తున్నాము రైతులు ఎట్టి పరిస్థితుల్లో నిల్వ చేయకూడదని దఫ్వా దఫాలుగా మన సొసైటీలకు యూరియా అందుబాటులో రైతులకు ఉంచుతామని కావున రైతులందరూ సహకరించి అవసరం ఉన్న మేరకే యూరియాను వినియోగించుకోవాలని పోలవరం మండలంలోని రైతులందరిని కూడా తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి కోరడమైనది. ఈ కార్యక్రమంలో కృష్ణారావుపేట సొసైటీ ప్రెసిడెంట్ కొణతాల ప్రసాద్, పట్టిసీమ సొసైటీ ప్రెసిడెంట్ నునకాని రాంబాబు తదితర రైతులు పాల్గొనడం జరిగింది.

# వైసీపీ పార్లమెంట్ కార్యదర్శిగా

## వాసిరెడ్డి జగన్నాధం

**రౌతులపూడి, సెప్టెంబర్ 7 ( తెలుగురాష్ట్రం విలేఖరి):**



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడి గ్రామానికి చెందిన వంశం వాసిరెడ్డి వెంకటేశ్వర్లు (దేవుళ్ళు) కుమారుడు వాసిరెడ్డి జగన్నాథం (జెమీలు) పార్టీ అభివృద్ధికి పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషిని గుర్తించి పార్టీ అధినేత వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి జమీలును కాకినాడ పార్లమెంట్ కార్యదర్శిగా తుని, పెద్దాపురం నియోజకవర్గాల అబ్జర్వర్ గా నియమించారు పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శులుగా పార్టీ కేంద్ర కార్యాలయం (పార్లమెంటు) నియమించినట్లు తెలిపారు. పార్టీ కేంద్ర కార్యాలయంతో సమన్వయం చేసుకుంటూ, సంబంధింత రీజినల్ కో–ఆర్డినేటర్లు, పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకులకు సహాయకారిగా వాసిరెడ్డి జెమీలు వ్యవహరిస్తారు. ఈ సందర్భంగా జెమీలు మాట్లాడుతూ నాకు ఇంత చక్కనైన అవకాశం ఇచ్చిన దేవుడు జగన్ మోహన్ రెడ్డి నా దేవుడని ఈ సందర్భంగా ఆయనకు నా ధన్యవాదాలన్నారు. అలాగె ఇప్పటికి ఎప్పటికి కూడ జగన్ అన్నతోనే నా ప్రయాణం అని పార్టీ అభివృద్ధి మరింత విదంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా జెమీలు తెలియచేసారు.

# వరద బాధితులకు కూరగాయలు పంపిణీ



**విఆర్ పురం, సెప్టెంబర్ 7 (తెలుగురాష్ట్రం విలేఖరి):**

ఓంకార్ చారి ట్రబుల్ సంస్థ చైర్మన్ ఎన్. బి.భాలస్వామి ఆధ్వర్యంలో వి ఆర్ పురం మండలంలోని వరద ప్రభావిత మారుమూల ప్రాంతాలైన చొక్కనపల్లి (కొత్తూరు), కల్తునూరు గ్రామాలలో జై హనుమాన్ బోట్ ద్వారా ప్రయాణం చేసి, సుమారు మూడు వందల యాభై మంది వరద బాధితులకు ఓంకార్ చారిట్రబుల్ ట్రస్ట్ వారిచే కూరగాయలు పంపిణీ చేయడం జరిగింది. బాధిత గ్రామ ప్రజలు మాట్లాడుతూ సహాయ సహకారాలు అందించిన సంస్థ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సి హెచ్ రాజేష్, సొసైటీ ప్రెసిడెంట్ గొంది చంద్రయ్య,ఎంపీటీసీ వెంకటేష్ రెడ్డి, సర్పంచ్ పులి సంతోష్, బుడగల రాము, ముత్యాల శ్రీను, సోడే మల్లయ్య, యాస్.వెంకటేశ్వర్లు, వై.ఆనంద్ పెట్టా శివ వాలంటీర్లు తదితరులు పాల్గున్నారు.

# అప్పా రాష్ట కమిటీ సభ్యునిగా దార్ల శ్రీనివాస్



కాకినాడ, సెప్టెంబర్ 7 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):అల్ ఇండియా పాఠశాలల పేరెంట్స్ అసోసియేషన్ (అప్పా) రాష్ట్ర కమిటీలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గానికి చెందిన దార్ల శ్రీనివాస్ నియమితులయ్యారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ యువతకు ఉచితంగా 776 మంది యువత కు అనేక ప్రైవేట్ కంపెనీ లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ఆర్థిక పరమైన ఇబ్బందులతో విద్య కు దూరమవుతున్న విద్యార్థులను గురుకుల పాఠశాలల్లో చేర్పిస్తూ అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న శ్రీనివాస్ ను అనేక మంది ప్రమాదాలకు గురై ప్రాణపాయం తో వున్నవారిని ఆసుపత్రి తీసుకెళ్లి వారికి వైద్య సేవలు అందజేసి అందరు మన్ననలు పొందారు. ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తించి అప్పా అసోసియేషన్ కి రాష్ట్ర సభ్యులుగా అప్పా అసోసియేషన్ ఫౌండర్ చైర్మన్ డా శ్రీ పిల్లా చంద్రం దార్ల శ్రీనివాస్ ని నియమించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ బాధ్యతని ఎంతో క్రమ శిక్షణతో బాధ్యత యుతంగా నిర్వహిస్తానని విద్యార్థుల సమస్యలపై పోరాడుతూ వారి సమస్యలను ప్రభుత్వం ద్రుష్టి కి తీసుకోని వారికి న్యాయం చేస్తానని ఈ బాధ్యత అప్పుజెప్పినడాక్టర్ పిల్లా చంద్రం తో పాటు సాగర్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మాస్ కాపీయింగ్ జరగకుండా

## పటిష్టమైన చర్యలు తీసుకోవాలి



**ఏలూరు, సెప్టెంబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న పరీక్షలలో మాస్ కాపీయింగ్ జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి పి . రాజబాబు అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మరియు అసిస్టెంట్ బీటీ ఆఫీసర్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి సంబంధించి ఏలూరులోని పలు పరీక్షా కేంద్రాలలో నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్షలను ఆదివారం రాజబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలను ఎటువంటి సమస్యలు లేకుండా నిర్వహించాలన్నారు. మాస్ కాపీయింగ్ జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, అభ్యర్థులకు ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని, త్రాగునీరు వంటివి అందించాలన్నారు. ఈ పరీక్షలు ఆఫ్లైన్ / %ఉవీ=% విధానంలో ఉదయం 10.00 నుండి 12.30 వరకు, మధ్యాహ్నం 3.00 నుండి సాయంత్రం 5.30 వరకు రెండు సెషన్లలో జరుగుతాయన్నారు. జిల్లాలోని 17 పరీక్షా కేంద్రాలలో మొత్తం 7078 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఉదయం సెషన్ లో జరిగే పరీక్షలకు 6128 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా, 6128 అభ్యర్థులు మాత్రమే హాజరయ్యారని, 1017 మంది పరీక్షలకు హాజరు కాలేదన్నారు. ఏలూరు నరసింహరావుపేటలోని శ్రీ చైతన్య కళాశాలలు, సి.ఆర్. రెడ్డి పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కళాశాలలు, సత్రంపాడులోని జిల్లాపరిషత్ హై స్కూల్ లో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాలను, ఆయా కేంద్రాలలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాలను రాజబాబు పరిశీలించారు. కార్యదర్శి వెంట జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.




# పల్లె శ్రీనుకు అభినందనలు..

**చింతలపూడి సెప్టెంబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పల్లె శీనును ఆశీర్వదించిన గంట మురళి చింతలపూడి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు & మాజీ APS IDC, పెద్దలు,పూజ్యులు ఘంటా మురళీ రామకృష్ణ ఆశీస్సులు తీసుకున్న ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పల్లి శ్రీను ఈ కార్యక్రమంలో NYLF రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పు మురళీ కృష్ణ,జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి పిల్లల శ్రీనివాస్ యాదవ్, జిల్లా బీసీ సాధికారక అధ్యక్షులు కొప్పర్ల నాగరాజు,లింగపాలెం మండల తెలుగు రైతు అధ్యక్షులు బొల్లిన పుల్లారావు,బీసీ సీనియర్ నాయకులు వెంకటేశ్వరావు,నాయకులు ఆడమల్లి రాజేష్,గాలంకి రమేష్,జాలాది మధు తదితరులు పాల్గొన్నారు.

# కైకలూరులో 144 సెక్షన్ అమలు

## ఉల్లంఘిస్తే కఠినచర్యలు : పోలీసుల హెచ్చరిక

**కైకలూరు :సెప్టెంబర్ 07(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**




కైకలూరు గ్రామంలో ది 05.09.2025న వ తేది నాడు జరిగిన వినాయక నిమజ్జనం ఊరేగింపు సందర్భంగా తలెత్తిన ఘర్షణలను దృష్టిలో ఉంచుకొని, శాంతిభద్రతల పరిరక్షణ కోసం మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ సెక్షన్ 144 Cr.P.C./ 163 BNSS ను విధించారు. ఈ సెక్షన్ ప్రకారం, కైకలూరు గ్రామంలో నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడటం, సమావేశాలు, ర్యాలీలు లేదా నిరసనలు నిర్వహించడం నిషేధం. ప్రజలను రెచ్చగొట్టే విధంగా ఎలాంటి అసత్య వార్తలు లేదా పుకార్లు (రూమర్లు) సోషల్ మీడియాలో షేర్ చేయకూడదు. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు ఈ ఆదేశాలను పాటిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని కైకలూరు టౌన్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**చింతలపూడి, సెప్టెంబర్ 7(తెలుగురాష్ట్రం విలేఖరి):**

చింతలపూడి నగర పంచాయతీలోని పాత చింతలపూడిలో చింతలపూడి నగర పంచాయతీ టిడిపి ప్రధాన కార్యదర్శి బోడ నాగభూషణం ఆధ్వర్యంలో ఆదివారం స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐటీడీపీ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్ మాట్లాడుతూ మన దగ్గర ఉండే ఏటీఎం కార్డుల్లానే స్మార్ట్ రేషన్ కార్డులను కుటుంబ సభ్యుల వివరాలు ఈ కార్డుపై ఉండేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు.క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే గడిచిన ఆరు నెలలుగా తీసుకున్న రేషన్ వివరాలు కనిపిస్తాయని అనీష్ అన్నారు. దేశంలో ఎక్కడ్కైనా రేషన్ తీసుకునేలా ఈ కార్డు ద్వారా కూటమి ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని అనీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ ముళ్ళగిరి అచ్చయ్య, ఎస్సీ సెల్ టౌన్ కార్యదర్శి బోడా సాగర్, పీకా నాగేంద్ర, సురేంద్ర, సచివాలయ కార్యదర్శి గంగాభవాని, సచివాలయ సిబ్బంది సిద్ధిక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పీఎం సూర్యఘర్ పథకం గురించి వస్తున్న వార్తలపై సీఎంఓ సీరియస్

**విజయవాడ సెప్టెంబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా అమలు అవుతున్న పీఎం సూర్యఘర్ పథకంపై గత రెండు రోజులుగా ఒక ప్రముఖ దినపత్రికలో వచ్చిన కథనాలపై సీఎంఓ కార్యాలయం సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం. ముఖ్యమంత్రి గారు ప్రతి నియోజకవర్గంలో కనీసం 10,000 కనెక్షన్లు ఇవ్వాలని మహానాడు వేదికగా పిలుపునిచ్చిన తర్వాత పలు సోలార్ సంస్థలు ముందుకు వచ్చాయి. అందులో భాగంగానే ఎల్విన్ ఎనర్జీ కూడా ప్రజల్లోకి పథకాన్ని తీసుకెళ్తోంది. దీని వెనుక ఎవరి హస్తం ఉందో తెలుసుకునేందుకు అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ప్రాథమిక సమాచారం మేరకు కోస్తా ప్రాంతానికి చెందిన ఒక ప్రజా ప్రతినిధి కుమారుడు కూడా ఈ వ్యాపారంలో ఉండగా, ఆయనకు పోటీగా ఎల్విన్ ఎనర్జీ పనిచేస్తుండటంతో ఇటువంటి ప్రచారం చేపించి ఉండొచ్చనే నిర్ధారణకు అధికారులు వచ్చినట్లు సమాచారం. ఇటువంటి అసత్య ప్రచారాలతో ప్రజల్లో అపోహలు కలిగించడం సమంజసం కాదని, ముఖ్యమంత్రి గారి మంచి ఉద్దేశాన్ని దెబ్బతీయకుండా ఏ సంస్థ అయినా పథకాన్ని విజయవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎంఓ అధికారులు భావిస్తున్నట్లు సమాచారం.

# ముమ్మిడివరం, మండపేట పార్లమెంటు నియోజకవర్గాల సమన్వయకర్తగా చెల్లుబోయిన శ్రీనివాసరావు..

**అమలాపురం :సెప్టెంబర్ 07(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ముమ్మిడివరం, మండపేట పార్లమెంటు నియోజకవర్గాల సమన్వయ కర్తగా చెల్లుబోయిన శ్రీనివాసరావు నియమితులయ్యారు. పార్టీ లోపేతం, కార్యకర్తల ఐక్యత, ప్రజా సమస్యల పరిష్కారం దిశగా సమన్వయకర్తగా తన వంతు కృషి చేస్తానని చెల్లుబోయిన శ్రీను ఈ సందర్భంగా తెలిపారు. పార్టీ హైకమాండ్ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ప్రజల మధ్య మరింత బలంగా పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## వ్యవసాయ అధికారులు సూచనలు మేరకు

# యూరియాను వినియోగించండి

- రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా యూరియాను అందిస్తున్నాం
- ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తెలపండి
- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం, సెప్టెంబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కాళ్ల మండలం కోపల్లె గ్రామంలో విశాల సహకార సొసైటీ బ్యాంక్ నందు ఆదివారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో యూరియా వినియోగంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖ అధికారులు సూచనల మేరకు ఎరువులను ఉపయోగించాలని అన్నారు అధికంగా వాడుట వలన ఏటువంటి ప్రయోజనం ఉండదని అన్నారు. ఎరువులు ఎక్కువగా ఉపయోగించడం వలన ఆరోగ్యపరమైన దుష్ప్రభావాలు తప్ప ఫలితాలు ఉండవని రైతులు గమనించాలని అన్నారు. ఎరువులు వినియోగాన్ని క్రమంగా తగ్గించి తద్వారా దిగుబడులు పెంచుకునే విధానాల మీద సరైన అవగాహన పెంచుకోవాలని సూచించారు. పకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలన్నారు. జిల్లాలో ఎక్కడ యూరియా కొరత లేదని, అన్ని సొసైటీలో అందుబాటులో ఉంచడం జరిగిందని అన్నారు. రైతులకు ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా తనకు తెలపవచ్చునని జిల్లా కలెక్టర్ అన్నారు. ఎక్కడైనా యూరియా అధిక ధరలకు అమ్మిన, అక్రమాలకు పాల్పడిన అట్టివారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హెచ్చరించారు. ఈ సందర్భంగా సొసైటీ గోదాములలో ఎరువుల స్టాకును పరిశీలించి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత శాఖల అధికారులును వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా సహకార శాఖ అధికారి ఎస్.మురళీకృష్ణ, బ్యాంక్ చైర్మన్ నంద్యాల రామరాజు, ఏ డి ఏ కె. జీవన్ ప్రతాప్, తాహసిల్దార్ సుందర్ సింగ్, ఎం ఏ ఓ పి.రమేష్ నాయుడు, డిఎల్ఓ సత్యనారాయణ, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ నంద్యాల రామరాజు, కార్యదర్శి జంపన సాయి గీత, స్థానిక దంతులూరి శ్రీనివాస రాజు, బ్యాంకు డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





## కాకినాడ జిల్లా పేరు విషయంలో

# తొందరపాటు నిర్ణయాలు వద్దు

**జిల్లా కలెక్టర్ నేతృత్వంలో కమిటీగా ఏర్పడి విస్తృత ప్రజాభిప్రాయ సేకరణ సమగ్ర చర్చ జరగాలి**

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు**

**కాకినాడ, సెప్టెంబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

గత కొన్ని రోజులుగా కాకినాడ జిల్లాకు మల్లాడి సత్య లింగ నాయకర్ గారి పేరును పెట్టాలని వివిధ ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతున్నాయి దీనిని సిపిఐ పార్టీ స్వాగతిస్తుందని అదే సమయంలో ఒక జిల్లాకు ఒక పేరు పెట్టాలంటే దానిపై రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేసి ప్రజల్లో సమగ్ర చర్చ జరిపి విస్తృత ప్రజాప్రాయ సేకరణ జరగాలని సిపిఐ కోరుకుంటుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు అన్నారు ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు ఒక జిల్లాకు పేరు విషయంలో హడావిడిగా తొందరపాటు నిర్ణయాలు చేయకూడదని ఆయన ప్రభుత్వానికి సూచించారు కాకినాడ చరిత్రలో సత్యలింగ నాయకర్ గారు సేవలు , విద్యాదానం



మరువలేనివని ఆయన చేసిన దానం తరతరాలకు గుర్తుంటుందని మధు కొనియాడారు అదే క్రమంలో పిఠాపురం మహారాజు వారు పెద్ద ఎత్తున దానం చేశారని ఈ జిల్లాలో ప్రజా అవసరాల కోసం స్థలాలు ఇచ్చారని మధు పేర్కొన్నారు కాకినాడ చరిత్ర లో దేశం కోసం ఎన్నో త్యాగాలు పోరాటాలు చేసిన స్వాతంత్ర సమరయోధులు ఉన్నారని మద్దూరి అన్నపూర్ణయ్య , బులుసు సాంబమూర్తి ,దుర్గాబాయి దేశ్ముఖ్ ,బ్రహ్మర్షి రఘుపతి వెంకటరత్నం నాయుడు , సీవీకే రావు పీఎస్ శర్మ, లాంటి త్యాగ మూర్తులు కాకినాడ కేంద్రంగా చేసుకొని స్వాతంత్ర పోరాటంలో ముందు వరుసలో ఉన్నారని తెలిపారు మద్దూరి అన్నపూర్ణయ్య గారు చాలా కాలం పాటు జైల్లో గడిపిన చరిత్రను మరవకూడదన్నారు కాకినాడ జిల్లా పేరు విషయం లో రాష్ట్ర పార్టీ ఒక నిర్ణయం తీసుకుంటుంది అని మధు తెలిపారు

## జిల్లాలో ఇంతవరకు 76 వేల 177 మెట్రిక్ టన్నుల

# ఎరువులు పంపిణీ

**ప్రస్తుతం అందుబాటులో 2 వేల 400 మెట్రిక్ టన్నులు యూరియా**

**జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**



**ఏలూరు, సెప్టెంబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు ఇప్పటివరకు 76 వేల 177 మెట్రిక్ టన్నుల ఎరువులు రైతులకు అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. సెప్టెంబర్, 10, 13 వ తేదీలలో మరో వెయ్యి మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రానున్నదన్నారు. ప్రస్తుతం జిల్లాలో 2 వేల 400 మెట్రిక్ టన్నుల యూరియా, 2 వేల 982 మెట్రిక్ టన్నుల డిఏపి , 4 వేల 612 మెట్రిక్ టన్నుల ఎంఓ పి , 13 వేల 320 మెట్రిక్ టన్నుల ఎన్ పి కె, 5 వేల 715 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.టి., మొత్తం కలిపి 29 వేల 029 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లాలోని రైతులకు ఎటువంటి ఎరువులు కొరత లేకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. ఎప్పటికప్పుడు మార్క్ఫెడ్, వ్యవసాయ, సహకార శాఖాధికారులను అప్రమత్తం చేయడంతో జిల్లాలో ఎరువులు పంపిణీలో ఎటువంటి సమస్యలు లేకుండా రైతులకు సజావుగా ఎరువులు అందిస్తున్నామన్నారు.

## వక్ఫ్ భూములలో ఆక్రమణల తొలగింపునకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలి

**ఏలూరు, సెప్టెంబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**




రాష్ట్ర వక్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మహ్మద్ అలీ శనివారం రాత్రి ఏలూరు కలెక్టరేట్ లో వక్ఫ్ అస్తుల సంరక్షణ పై జిల్లాలోని ముతవల్లిలు, మసీదు పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్ఫ్ ఆస్తుల సంరక్షణ వక్ఫ్ ఆస్తులను రక్షించడానికి తగిన పర్యవేక్షణ మరియు నిరోధక చర్యలపై సమీక్షించారు.అక్రమ ఆక్రమణల తొలగింపు – వక్ఫ్ భూములు మరియు ఆస్తులపై ఉన్న అక్రమ ఆక్రమణలను తొలగించడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని నిర్ణయించారు.ప్రధాన వక్ఫ్ ఆస్తుల అభివృద్ధి – వక్ఫ్ బోర్డుకు స్థిరమైన ఆదాయం లభించే విధంగా ప్రధాన వక్ఫ్ భూములను సమర్థవంతంగా వినియోగించుకోవడానికి వ్యూహాలు సిద్ధం చేయాలని నిర్ణయించారు. నెలవారీ సమీక్షా సమావేశాలు – జి.ఓ. ఎమ్.ఎస్. నం. 18 ప్రకారం, ప్రతి నెలా సమీక్షా సమావేశాలు నిర్వహించి పురోగతిని సమీక్షించడం మరియు బాధ్యత వహించడాన్ని నిర్ధారించాలన్నారు. సెంట్రల్ పోర్టల్లో డేటా అప్లోడింగ్ – సెంట్రల్ పోర్టల్లో ఖచ్చితమైన డేటా వేగంగా అప్లోడ్ చేసి పారదర్శకత మరియు సమర్థవంతమైన పర్యవేక్షణను నిర్ధారించాలనే సూచనలు చేశారు.దీర్ఘకాలిక సమస్యలు – వక్ఫ్ ఆస్తులకు సంబంధించిన చాలా కాలంగా పెండింగ్లో ఉన్న ముఖ్యమైన వివాదాలపై సవివరంగా చర్చించారు. వక్ఫ్ చట్టం ప్రకారం అనేక వక్ఫ్ ఇన్స్టిట్యూషన్లకు రిక్విజిషన్లు జారీ చేసి, ఖాళీ భూములను వక్ఫ్ బోర్డుకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు వక్ఫ్ ఆస్తుల రక్షణ, అభివృద్ధి మరియు పర్యవేక్షణలో పూర్తి సహకారం అందిస్తామని, పై అంశాలపై తక్షణ చర్యలు తీసుకుంటామన్నారు.

## రైలు ప్రమాదంలో వ్యక్తి మృతి




**ఏలూరు, సెప్టెంబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

దెందులూరు రైల్వే స్టేషన్ సమీపంలోని సీతంపేట వద్ద రైలు ప్రమాదంలో ఆదివారం గుర్తుతెలియనివ్యక్తి మృతి చెందాడు. శరీరం మొత్తం ముక్కలు కావడంతో అతన్ని గుర్తించలేని పరిస్థితిలో రైల్వే పోలీసులు ఉన్నారు. అతను ధరించిన ఎర్రచొక్కా మాత్రమే గుర్తుగా ఉంది. అతని సెల్ఫోన్ కూడా ప్రమాదంలో ముక్కలైపోయింది. వివరాలు తెలిసినవారు ఏలూరు రైల్వే పోలీసులను సంప్రదించాలని వారు సూచిస్తున్నారు. ఘటనప రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు


## అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె టిప్పర్ ఢీకొని 10 పొట్టేళ్లు దుర్మరణం

**అన్నమయ్య జిల్లా, సెప్టెంబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



అన్నమయ్య జిల్లాలోని తంబళ్లపల్లె మండలంలో టిప్పర్ ఢీకొని 10 పొట్టేళ్ల మృత్యువాత పడ్డ విషాదకర సంఘటన ఆదివారం జరిగింది. బాధితులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. మండలంలోని ఎర్రసానిపల్లికి చెందిన ఓ రైతు తమ పొట్టేలను మేత కోసం ఊరికి సమీపంలోని బీడు మైదానానికి తీసుకు వచ్చాడు. అదే సమయంలో రోడ్డుపైకి వచ్చిన పొట్టేళ్లను ఓ టిప్పర్ లారీ వేగంగా వచ్చి ఢీకొట్టడంతో, అక్కడి కక్కడే 10 పొట్టేళ్లు మృతి చెందాయి. పూర్తి వివరాలు తెలియాల్చి ఉంది

## రోడ్డుపై దర్జాగా తిరుగుతున్న చిరుత



**అన్నమయ్య జిల్లా, సెప్టెంబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అన్నమయ్య జిల్లా రాజంపేట-రాయచోటి ప్రధాన రహదారిలోని ఎస్ఆర్ పాలెం వద్ద చిరుత సంచారం. చిరుత కదలికలను కెమెరాలో బంధించిన స్థానికులు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించిన అటవీ శాఖ అధికారులు.

## వర్గీకరణను ఉపసంహరించుకోవాలి



**రాజమహేంద్రవరం సెప్టెంబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

రాజమండ్రిలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 7:ఎస్సీ వర్గీకరణను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాజ్యాంగ పరిరక్షణ యాత్రను రాజమండ్రిలో నిర్వహించారు.తూర్పుగోదావరి జిల్లా మాల ఉద్యోగుల సంఘం చైర్మన్ ఎల్.వి.ప్రసాద్, న్యాయవాది మర్రి బాబ్జి, జిల్లా మాల సంఘాల జేఏసీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ యాత్ర జరిగింది. గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం నుంచి క్వారీ మార్కెట్ సెంటర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు దళిత సంఘాల నాయకులు, ఉద్యోగులు, ర్యాలీగా వెళ్లారు. తొలిత గోకవరం బస్టాండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగానికి విరుద్ధమైన వర్గీకరణను ఉపసంహరించాలని, మాలల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని, దళిత క్రైస్తవులకు రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమానికి మాజీ కేంద్రమంత్రి చింత మోహన్ మాజీ పార్లమెంట్ సభ్యులు జీవీ హర్ష కుమార్,ఎస్సీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టి.అశోక్ బాబు,ఆర్పిఐ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి చెన్నకేశవులు హాజరయ్యారు.దాసి వెంకట్రావు, తాళ్లూరి బాబు రాజేంద్రప్రసాద్, కోరుకొండ చిరంజీవి,ఎలిపే శ్రీనివాస్,ఎన్.ఎ.డి.పాల్,అంబటి సత్యనారాయణ,ఆరే రాము,ప్రభు అంబేద్కర్,మధు,జంగా సుబ్బారావు,గారా త్రినాథ్, ఉల్లం రవి, మార్టిన్ లూథర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**వైసీపీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు**

**ప్రత్తిపాడు సెప్టెంబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



ఈ నెల 9 వ తేదిన పెద్దాపురం ఆర్టీవో కార్యాలయంలో రాష్ట్ర వైఎస్సార్ సీపీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు అన్నదాత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కిర్లంపూడి లో మాజీ మంత్రి వైసిపి పిఏసి సభ్యులు ముద్రగడ పద్మనాభం గారి నివాసంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు గారు జడ్పిటిసి, మండల కన్వీనర్లు, వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో అన్నదాత పోరు పోస్టర్లను విడుదల చేశారు. గిరిబాబు పార్టీ నాయకులతో సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన నియోజకవర్గంలో ప్రత్తిపాడు,ఏలేశ్వరం, ఏలేశ్వరం రూరల్, రౌతులపూడి, శంఖవరం మండల కేంద్రాల్లో మండల కన్వీనర్ అధ్యక్షతన మండల వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో అన్నదాత పోరు పోస్టర్ ను ఆవిష్కరించాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు సిఎం అయినా ప్రతి సారి రైతులు మోసానికి గురవుతున్నారని మోసం చేశారు. రైతులకు బాసటగా నిలిచేందుకు వైఎస్సార్ సీపీ శ్రేణులు కదిలి రావాలని ముద్రగడ గిరిబాబు పిలుపునిచ్చారు.



# స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్ల అసోసియేషన్ నూతన కార్యవర్గం

రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తూర్పు గోదావరి జిల్లా కాఖ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది.మూడేళ్ళ కాలపరిమితి గల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం స్థానిక ఎన్జీజీవో హోమ్ లో ఆదివారం జరిగింది. అధ్యక్షుడు కెజికె మూర్తి, జనరల్ సెక్రటరీ కె ఎల్ ఎన్.రెడ్డి, కోశాధికారి పామర్తి గోపాలరావు, అసోసియేట్ ప్రెసిడెంట్ యం.డి. అక్బర్, ఆర్గ నైజింగ్ సెక్రటరీ సిహెచ్.జార్జి లతో కూడిన నూతన కార్యవర్గం, జిల్లా లో గల వివిధి యూనిట్ల నుండి ఎన్నికైన ఉపాధ్యక్షులు, జాయింట్ సెక్రటరీలు ప్రమాణ స్వీకారం చేసారు. జిల్లా వ్యాప్తంగా పలు జిల్లాల నుంచి సభ్యులు, హాజరయ్యారు. నూతన కార్యవర్గాన్ని పూలమాలలతో అభినందించారు.

# ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అధికి ప్రాధాన్యం

- నగరంలో ఇప్పటి వరకు 211 మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 2.41 కోట్లు సాయం
- వైసీపీ ఐదేళ్ళ పాలనలో ఒక్కరికీ సీఎంఆర్ఎఫ్ ఇవ్వలేదు
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- ముగ్గురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు... ఒకరికి ఎల్ఓసీ అందచేత



రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆరోగ్యకర సమాజం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, విద్య... వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో ఆదివారం సుమారు రూ. 9 లక్షలు విలువైన ముగ్గురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు, ఒక మహిళకు వైద్యం చేయించుకునేందుకు ఎల్ఓసీ పత్రాన్ని లబ్దిదారులకు అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ సిటీ నియోజకవర్గంలో ఇంత వరకు 211 మందికి రూ. 2.41 కోట్లు సీఎం సహాయ నిధి ద్వారా అందచేశామని చెప్పారు. తమ ప్రభుత్వం వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాష్ట్ర ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సంకల్పమన్నారు. అందుకే ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవలు వర్తించని పేదలకు సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందచేస్తున్నామని చెప్పారు. గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో రాజమండ్రిలో సీఎం సహాయ నిధి నుంచి ఒక్కచెక్కు కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఇంకా నగరంలో సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకున్న వారు 63 మంది ఉన్నారని ఆ అందరికి రెండు నెలల్లోనే నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిని 15 రోజులకు ఒకసారి సందర్శించి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విజయవాడ సబ్ జైల్ వద్ద కలకలం..

## లిక్కర్ కేసు నిందితుల ఆందోళన

**బెయిల్ ఇచ్చినా సరే విడుదల చేయడంలేదని నిరసన**

**గేటు లోపల బాలాజీ గోవిందప్ప.. జైలు ముందు న్యాయవాదుల బైఠాయింపు**

**జైలు సూపరిటెండెంట్‌పై న్యాయవాదులు ఫైర్**

విజయవాడ, సెప్టెంబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

విజయవాడలోని సబ్ జైలు వద్ద లిక్కర్ కేసు నిందితులు, వారి తరఫున వాదిస్తున్న న్యాయవాదులు ఆందోళనకు దిగారు. న్యాయవాదులు జైలు ఎదురుగా రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేయగా.. జైలు లోపల నిందితులు కూడా ఆందోళన చేస్తున్నట్లు సమాచారం. లిక్కర్ కేసులో అరెస్టయిన ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పకు కోర్టు బెయిల్ ఇచ్చింది. అయితే, ఉద్దేశపూర్వకంగానే జైలు అధికారులు వారిని విడుదల చేయడంలేదని, రిలీజ్ ప్రక్రియను కావాలనే ఆలస్యం చేస్తున్నారని న్యాయవాదులు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా విజయవాడ సబ్ జైలు సూపరిటెండెంట్ పై న్యాయవాదులు మండిపడ్డారు. బెయిల్ ఇచ్చినా అధికారులు తమను విడుదల చేయకపోవటంతో జైలు లోపల గేటు దగ్గర బాలాజీ గోవిందప్ప ఆందోళనకు దిగారు. డీఐజీ డౌన్ డౌన్ అంటూ నిందితులు నినాదాలు చేస్తున్నారు. ప్రస్తుతం విజయవాడ సబ్ జైలు వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కాగా, నిందితుల తరఫున వాదిస్తున్న అడ్వకేట్ విష్ణువర్ధన్ మాట్లాడుతూ.. 'శనివారం సాయంత్రమే బెయిల్ ఆర్డర్స్ వచ్చినా జైలు అధికారులు వారిని ఇప్పటికీ విడుదల చేయలేదు. ఇది చట్టవిరుద్ధ నిర్బంధం కిందకు వస్తుందని, ఈ విషయాన్ని హైకోర్టు దృష్టికి తీసుకువెళతాం' అని తెలిపారు.

**హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు..?**

లిక్కర్ స్కాం కేసులో నిందితులు ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పకు ఏసీబీ కోర్టు జారీ చేసిన బెయిల్ పై ప్రాసిక్యూషన్ హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేయనున్నట్లు సమాచారం. ఈ బెయిల్ ఉత్తర్వులను రద్దు చేయాలని మరికాసేపట్లో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేస్తారని తెలుస్తోంది.

# విజయవాడ సాంస్కృతిక వైభవం దేశమంతా చాటి చెప్పేలా విజయవాడ ఉత్సవ్ : ఎంపీ కేశినేని శివనాథ్

- మురళీ గార్డెన్స్ లో ఘనంగా విజయవాడ ఉత్సవ్ కర్టెన్ రైజర్ ప్రోగ్రామ్
- ముఖ్యఅతిథులుగా హాజరైన విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణా ప్రసాద్
- ఎమ్మెల్యేలు తంగరాల సౌమ్య, బొండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్ శ్రీరాం రాజగోపాల్, బోడే ప్రసాద్
- ప్రత్యేక అతిథులుగా హాజరైన సంయుక్త మీనన్, దివి వద్యా, మానస వర్షిణి
- కిష్కందపురి మూవీ టీమ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుమప పరమేశ్వరన్ సందడి
- పీపుల్ పార్టిసిపేషన్ ఫెస్టివల్ విజయవాడ ఉత్సవ్




విజయవాడ : . పర్యాటక, సాంస్కృతిక, చారిత్రక వైభవానికి విజయవాడ వేదిక కానుంది. సోసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారాంతో దసరా సందర్భంగా విజయవాడలో సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వ తేదీ వరకు నిర్వహించబోయే విజయవాడ ఉత్సవ్ పీపుల్ పార్టిసిపేషన్ ఫెస్టివల్ అని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ ఉత్సవ్ తో విజయవాడ సాంస్కృతిక వైభవం దేశమంతా ప్రతిధ్వనిస్తుందన్నారు. 'సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ' సారథ్యంలో ఏపీ ప్రభుత్వ సహకారంతో జరగబోయే 'విజయవాడ ఉత్సవ్' కర్టెన్ రైజర్ కార్యక్రమం ఆదివారం పోరంకి మురళి రిసార్ట్స్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీ కేశినేని శివనాథ్, బాపట్ల ఎంపీ తెన్నేటీ కృష్ణ ప్రసాద్, పాల్గొన్న ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ లు ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, బొండా ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), బోడే ప్రసాద్, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాబి రామ్, ఎపీ నాటక అకాడమి చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, ఏపీ స్టేట్ బిల్డింగ్ వర్కర్స్ చైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, మాజీ ఎమ్మెల్సీ,టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న పాల్గొన్నారు. ఇక ప్రత్యేక అతిథులుగా హీరోయిన్స్ సంయుక్త మీనన్, దివి వద్యా, మానస వర్షిణి పాల్గొనగా, కిష్కందపురి మూవీ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, హీరోయిన్ అనుమప పరమేశ్వరన్ సందడి చేశారు. ముందుగా ఎంపీ కేశినేని శివనాథ్ జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో మధుమిత అండ్ డాన్స్ టీమ్ అమ్మవారి రూపాలతో చేసిన నృత్య కళా రూపకం తో పాటు ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాల కృష్ణయ్య కృష్ణుడి వేషధారణలో శ్రీ కృష్ణుడి రాయబార ఘట్టంలోని కొన్ని పద్యాలని ఆలపించిన తీరు ఆహుతులని ఎంతో ఆకట్టుకున్నాయి. అలాగే ఈ సభ నిర్వహణ ఆద్యంతం వ్యాఖ్యతగా స్వఛ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ముందుండి నడిపించారు.

**1.విజయవాడ ఉత్సవ్ లోగో అండ్ ఎవి లాంచ్**

ఈ కార్యక్రమంలో ముందుగా సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ పేరుతో నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్ లాంచింగ్ కి సంబంధించిన ఎ.వి వీడియోను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ లు ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, బొండా ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), బోడే ప్రసాద్, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాబి రామ్, ఎపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్, ఎపీ నాటక అకాడమి చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, ఏపీ స్టేట్ బిల్డింగ్ వర్కర్స్ చైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, మాజీ ఎమ్మెల్సీ,టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న , సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ తరుపున ముత్తవరపు మురలీకృష్ణ, విజయ డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు, ఎస్.ఎల్.వి శ్రీనివాస రాజు, ప్రకాష్, సుబ్బారావు పాల్గొన్నారు. అలాగే విజయవాడ ఉత్సవ్ లోగో ఆవిష్కరణను ప్రముఖ నటి సంయుక్త మీనన్, మిస్ ఇండియా మనసా వరణాసి, నటి దివి వద్యా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ చైర్మన్ చలసాని అజేయ్ కుమార్. హైకోర్ట్ సీనియర్ లాయర్ పోసాని వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు, మాజీ ఎమ్మెల్సీ చిగురుపాటి వరప్రసార్, డాక్టర్ కామినేని పట్టాభిరామ్, నిర్మాత అనిల్ సుంకర, గోపి ఆచంట, విజయ డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ 'కర్టన్ రైజర్ ఈవెంట్ చాలా గ్రాండ్‌గా జరిగిందని విజయవాడ ఒక వైబ్రెంట్ సిటీ అని అన్నారు. విజయవాడ వైభవం దేశమంతా తెలిసేలా చేయడానికే విజయవాడ ఉత్సవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ సంవత్సరం విజయవాడ ఉత్సవ్ జరుపుతామని ఇక్కడ నుంచి వలసలు తగ్గి.. విజయవాడలో పెద్ద పెద్ద వ్యాపారాలు పెట్టి ఉద్యోగాలు ఇవ్వడానికి ఈ ఉత్సవ్ వేదిక అవ్వాలి' అని ఎంపీ కేశినేని శివనాథ్ ఆకాంక్షించారు. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు కృష్ణానది తీరం, తుమ్మలపల్లి కళాక్షేత్రం, ఘంటసాల సంగీత కళాశాల, ఇందిరాగాంధీ మైదానం, గొల్లపూడిలోని ఎగ్జిబిషన్ మైదానాల్లో వేడుకలు జరగనున్నాయని తెలిపారు. పర్యాటక రంగానికి ప్రోత్సాహం అందించే లక్ష్యంతో వినోదభరిత కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విజయవాడ ఉత్సవ్ ప్రజాప్రతినిధులతో పాటు నగర ప్రముఖులతో కలిసి మొట్టమొదటి సారిగా చేస్తున్న ఈ కార్యక్రమాన్ని అందరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. విజయవాడ ఉత్సవ్ లో నగరవాసులంతా భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ రాజకీయ చైతన్యం గల నగరంగా , అలాగే పత్రికా రాజధానిగా విజయవాడకి గతంలో ఎంతో పేరు వుండేది. రాజకీయ,సినీ ప్రముఖులు వున్నటు వంటి చారిత్రక నగరమైన విజయవాడలో విజయవాడ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించి ఈ నగరం కీర్తిని ప్రతిష్టను ఎంపీ కేశినేని శివనాథ్ పెంచేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ విజయవాడ ఉత్సవ్ సూపర్ సక్సెస్ కావాలని, దేశ అంతా విజయవాడ వైపు చూడాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. గతంలో తాను కూడా ఇలాంటి కార్నివాల్ నిర్వహించాలని ఈ విషయం గురించి సీఎం చంద్రబాబుకి చెప్పాలని ప్రయత్నించనప్పటికి సమయభావం వల్ల చెప్పలేకపోయానన్నారు. ఇప్పుడు విజయవాడలో ఇలాంటి కార్యక్రమానికి ఎంపీ కేశినేని శివనాథ్ రూపకల్పన చేయటం సంతోషకరమైన విషయమన్నారు. ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ ఈ విజయవాడ ఉత్సవ్ కార్యక్రమంలో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, మూవీ ఈవెంట్స్, మ్యూజికల్ నైట్స్, హెలికాప్టర్ రైడ్, లాంటి ఎన్నో కార్యక్రమాలు నగర వాసులకు కనువిందు చేయటానికి ఎంపీ కేశినేని శివనాథ్ కృషి తో విజయవాడ వేదిక కావటం ఎంతో ఆనందంగా వుందన్నారు.. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ దసరా ఉత్సవాల సందర్భంలోనే విజయవాడ ఉత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించటం వల్ల ఇటు పర్యాటకులతో పాటు, అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులకి కూడా ఎంతో వినోదదాయకంగా వుంటుందని ఆలోచించి ఎంపీ కేశినేని శివనాథ్ చొరవ చూపించి ఈ కార్యక్రమాన్ని విజయవాడ నగరంలో ఏర్పాటు చేయటం చాలా ఆనందించదగ్గ విషయమన్నారు. టూరిజం శాఖ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ పల్లె సంప్రదాయాలు వెల్లివిరిసే విధంగా ప్రజలకు ఆహ్లాద కరమైనటువంటి వాతావరణ కల్పించే విధంగా, గతం కంటే భిన్నంగా ఒక ప్రత్యేక శైలితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు తగ్గట్లుగా విజయవాడ ఉత్సవ్ పేరుతో ఈ కార్యక్రమానికి ఎంపీ కేశినేని శివనాథ్ శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. కేడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ విజయవాడ, ఉమ్మడి కృష్ణజిల్లాలోని ప్రముఖులంతా ఈ కార్యక్రమానికి రావటం ఎంతో అద్భుతమైన సందర్భమని పేర్కొన్నారు. సినీ,రాజకీయ, పత్రిక, ఉద్యమ రంగాల్లో విజయవాడ నగరాన్ని మించిన నగరం రాష్ట్రంలోనే లేదన్నారు.ఇప్పుడు మరోక అలంకారంగా నగరంలో విజయవాడ ఉత్సవ్ కార్యక్రమాన్ని విన్నూతమైన పద్ధతిలో నిర్వహించే విధంగా ఎమ్మెల్యేలు, వ్యాపారవేత్తలతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ రూపకల్పన చేయటం హర్షణీయమైన విషయమన్నారు. సంయుక్త మినాన్ మాట్లాడుతూ 'విజయవాడ అందమైన నగరమని విరూపాక్ష సినిమా రిలీజ్ ముందు అమ్మవారి దర్శనం చేసుకున్నానని గుర్తు చేసుకున్నారు. విజయవాడ ఉత్సవ్ ఒక విజన్‌తో చేస్తున్నారని ప్రజలందరి మద్దతుతోనే విజయవాడ ఉత్సవ్ సక్సెస్ అవుతుందన్నారు. సెప్టెంబరు 22 నుంచి అక్టోబర్ 2 వరకూ జరిగే విజయవాడ ఉత్సవ్‌లో చాలా కార్యక్రమాలు జరుగుతాయని . పర్యాటకాన్ని ప్రొమోట్ చేస్తూ.. ప్రపంచం విజయవాడ వైపు చూడాలని ఈ ఉత్సవ్ నిర్వహిస్తున్నారు' అని చెప్పారు.

**2.విజయవాడ ఉత్సవ్ ట్రైలర్**

విజయవాడ ఉత్సవ్ ట్రైలర్ ను సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ సభ్యులు డి.ఎల్.వి శ్రీధర్, అనిల్ సుంకర, సుధాకర చౌదరి, హయత్ స్వామి, భాస్కర్, సి.హెచ్ వర ప్రసాద్, అరుణ్ చుక్కపల్లి, వేగ జ్యూయలర్స్ నవీన్ లాంచ్ చేయటం జరిగింది.

**3.విజయవాడ ఉత్సవ్ వెబ్ సైట్ లాంచ్**

విజయవాడ ఉత్సవ్ వెబ్ సైట్ www.vijayawadautsav.comను ధన ప్రకాష్, గోపి ఆచంట, జీవి ఎస్.శ్యామ్, శర్మ, సురెడ్డి విష్ణు, సోనోవిజన్ భాస్కర్ మూర్తి, లారీ ఓనర్స్ అసోసియేషన్ ఈశ్వరరావు, పార్థసారధి, స్వగృహ ఫుడ్స్ మధు ప్రారంభించటం జరిగింది.

**4.సోషల్ మీడియా హ్యాండిల్స్ లాంచ్**

విజయవాడ ఉత్సవ్ కి సంబంధించి పెస్ బుక్ ఏvijayawadautsav, ఇన్ స్టాగ్రామ్ఏvijayawadautsav, ఎక్స్ఏvijayawadautsav, యూ ట్యూబ్ చానెల్ ఏvijayawadautsav సోషల్ మీడియా హ్యాండిల్స్ లను యువనాయకులు కేశినేని ఫౌండేషన్ డైరెక్టర్ కేశినేని వెంకట్, బొండా సిద్దార్ధ, బొండా రవితేజ, సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ సభ్యులు ఆడిటర్ సుబ్బారాయుడు, ఇండస్ట్రీయలిస్ట్ బాయన వెంకటరావు, పి.ఎస్ శేషయ్య, నెక్ట్స్ జెన్ ఫుడ్ సుబ్రహ్మణ్యం ఆవిష్కరించారు.

**5.విజయవాడ ప్రీమియర్ లీగ్ (విపీఎల్) ప్రోమో అండ్ లోగో లాంచ్**

విజయవాడ ఉత్సవ్ లో భాగంగా క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ ఎంపీ కేశినేని శివనాథ్ సహకారంతో కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరగబోయే .విజయవాడ ప్రీమియర్ లీగ్ (విపీఎల్) ప్రోమో అండ్ లోగో ను ఎంపీ కేశినేని శివనాథ్, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి దండమూడి శ్రీనివాసరావు, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సి.ఎ.వో జై కిషన్ ప్రారంభించారు.

**6.విజయవాడ ఉత్సవ్ మర్కంటైజ్ లాంచ్**

విజయవాడ ఉత్సవ్ కి సంబంధించి ప్రమోషన్ చేసేందుకు విజయవాడ ఉత్సవ్ లోగోతో టీషర్ట్స్ అండ్ మగ్స్ లతో టోపీలను కిష్కందపురి టీమ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, హీరోయిన్ అనుమప పరమేశ్వరన్ లతో పాటు సంయుక్త మీనన్, దివి వద్యా, మానస వర్షిణి లు కలిసి ప్రారంభించారు.

**7.విజయవాడ ఉత్సవ్ AI క్యారెక్టర్ లాంచ్**

విజయవాడ ఉత్సవ్ కి సంబంధించి వివరాలు పర్యాటకులకు కావాల్సిన వివరాలు, ఏ రోజు ఎక్కడ ఏ కార్యక్రమం జరుగుతోందో తెలియజేసేందుకు క్రియేట్ చేసిన ఆర్టిఫిషియల్ ఇంటిల్ జెన్స్ క్యారెక్టర్ ను రమణరావు, ఎగ్జిబిషన్ సోసైటీ సభ్యులు, విజయవాడ కామర్స్ ఆఫ్ చాంబర్ అధ్యక్షుడు గెడ్డం రవి ప్రారంభించారు.

**8.స్వచ్ఛథాన్-మారథాన్ అండ్ హెలిక్యాప్టర్ రైడ్ పోస్టర్ లాంచ్**

అక్టోబర్ 2వ తేదీ స్వచ్ఛదివాస్ సందర్భంగా విజయవాడ నగరంలో విజయవాడ ఉత్సవ్ లో భాగంగా స్వఛ్ఛాంధ్ర కార్పొరేషన్ సహకారంతో స్వచ్ఛథాన్–మారథాన్ 21కె, 10కె, 5కె రన్ నిర్వహించబోతున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్ ను ఎంపీ కేశినేని శివనాథ్ తో కలిసి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బొప్పన భవకుమార్, పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే కార్యాలయ ఇన్చార్జ్ పత్తిపాటి శ్రీధర్, అమరావతి రన్నర్స్ రమేష్ వారి బృంద సభ్యులు ఆవిష్కరించారు. అలాగే నగర వాసులకు, పర్యాటకులకు కొత్తరకమైన అనుభూతి కలిగించేందుకు ఏర్పాటు చేసిన హెలికాప్టర్ రైడ్ కి సంబంధించిన పోస్టర్ ను ఎంపీ కేశినేని శివనాథ్ తో కలిసి ఫైలట్ సూర్య,సుధాకర్ చౌదరి, నర్రా శేఖర్ , గోపి ఆచంట ప్రారంభించారు.ఈ హెలికాప్టర్ రైడ్ సిద్దార్థ మెడికల్ కాలేజీ గ్రౌండ్ లో హెలికాప్టర్ రైడ్ అందుబాటులో వుంటుంది.

**9.ఎక్స్ పో లాంచ్**

విజయవాడ ఉత్సవ్ లో నిర్వహించబోయే మ్యూజిక్ కాన్సర్ట్స్, డ్యాన్స్ ట్రూప్స్, సింగర్స్ కార్యక్రమాలు వివరాలు తెలిపే ఎక్స్ పో ను అనిల్ సుంకర, రామినేని రామ్మోమన్, డాక్టర్ రమణ మూర్తి, విజయబాబు,టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా, ఇర్ఫాన్, వెలకపూడి శంకర్ బాబు, పశ్చిమ నియోజకవర్గ పరిశీలకులు చిట్టాబత్తుని శ్రీనివాసరావు ప్రారంభించారు. నగరంలో చాలా సంవత్సరాల తర్వాత దసరా నవరాత్రులతో పాటుగా సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ పేరుతో నిర్వహించబోయే ఈ విజయవాడ ఉత్సవ్ కార్యక్రమం రాష్ట్రంలో వున్నటు వంటి పర్యాటకులు , భక్తులు తప్పకుండా విచ్చేయాలని, కృష్ణానదీ తీరంతో పాటు పలు ప్రాంతాల్లో నిర్వహించేటు వంటి ఎన్నో వినోదభరితమైన కార్యక్రమాలు ప్రజలను అలరిస్తాయని నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులతో పాటు, నగరంలోని ప్రముఖ వ్యాపారవేత్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# పురుషుల టీమ్ ఈవెంట్‌లో స్వర్ణం..

## జ్యోతి జోడీకి రజతం

**ఢిల్లీ : ప్రతిష్ఠాత్మక ఆర్చరీ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో భారత ఆర్చర్లు అదరగొట్టారు. రెండు పతకాలను సొంతం చేసుకున్నారు. పురుషుల ఈవెంట్‌లో స్వర్ణం దక్కించుకోగా.. మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో రజతం సాధించారు. పురుషుల టీమ్ ఈవెంట్‌లో రిషభ్, ప్రథమేశ్, అమన్‌సైని బృందం ఫైనల్‌లో ఫ్రాన్స్‌పై విజయం సాధించింది. తెలుగు తేజం జ్యోతి - రిషభ్ జోడీ తుది పోరులో రెండు పాయింట్లతో స్వర్ణాన్ని కోల్పోయింది.**




### ఫ్రాన్స్‌ను ఓడించి..

రిషభ్ యాదవ్, అమన్ సైని, ప్రథమేశ్‌తో కూడిన భారత బృందం ఫైనల్‌లోనూ విజృంభించింది. ఫ్రాన్స్‌పై రెండు పాయింట్ల తేడాతో విజయం సాధించింది. ఫైనల్‌లో 235-233తో ఫ్రాన్స్‌ను చిత్తు చేసిన టీమ్‌ఇండియా స్వర్ణాన్ని దక్కించుకుంది. జ్యోతితో కలిసి రజతం సొంతం చేసుకున్న రిషభ్.. పురుషుల టీమ్ ఈవెంట్‌లో మాత్రం ఏమాత్రం తడబాటుకు గురికాలేదు. మిగతా ఇద్దరితో కలిసి భారత్‌కు గోల్డ్ అందించాడు.

### రెండు పాయింట్ల తేడాతో..

ఆర్చరీ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ ఫైనల్‌లో వెన్నం జ్యోతి సురేఖ జోడీకి రజతం దక్కింది. ఫైనల్‌లో నెదర్లాండ్స్ ద్వయం చేతిలో 157-155 తేడాతో జ్యోతి-రిషభ్ జోడీ ఓటమి పాలైంది.

హెూరాహెూరీగా సాగిన పోరులో కేవలం రెండు పాయింట్ల తేడాతో స్వర్ణం చేజారింది. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో అత్యధిక పతకాలు గెలిచిన భారత ఆర్చర్‌గా ఇప్పటికే రికార్డు సాధించిన జ్యోతి సురేఖకు ఇది తొమ్మిదో పతకం.

వ్యక్తిగత విభాగంలో ఒక రజతం, రెండు కాంస్యాలు నెగ్గిన ఆమె ఖాతాలో నాలుగు టీమ్ పతకాలు (ఒక స్వర్ణం, రెండు రజతాలు, ఒక కాంస్యం), రెండు కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ రజతాలు ఉన్నాయి.

## విరాట్ ఫిట్‌నెస్ స్కోరు
# నాకు పంపాడు: సునీల్ ఛెత్రీ



**ఢిల్లీ : భారత సీనియర్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ప్రస్తుతం లండన్‌లో ఉంటున్నాడు. అక్కడే ఫిట్‌నెస్ టెస్టుకు హాజరయ్యాడు. దీనిపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. అందరినీ సమంగా చూడాలని.. ఇలాంటి మినహాయింపు ఇవ్వడం సరైంది కాదని కామెంట్లు వచ్చాయి. రోహిత్, గిల్, యశస్వి.. సహా ఇతర క్రికెటర్లు బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీలో ఫిట్‌నెస్ టెస్టులు చేయించుకున్నారు. లండన్‌లో కోహ్లీ ఫిట్‌నెస్ స్కోరు గురించి తాజాగా అతడి స్నేహితుడు ఫుట్‌బాల్ స్టార్ సునీల్ ఛెత్రీ ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. తనకు టెస్టు స్కోరు పంపించాడని తెలిపాడు. కొవిడ్ సమయంలో వీరిద్దరూ ఫిట్‌నెస్‌కు సంబంధించి అనేక అంశాల గురించి చర్చించిన వీడియోలు వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే.**

"కొద్ది రోజుల కిందట కోహ్లీ నాకు ఓ మెసేజ్ చేశాడు. అతడి ఫిట్‌నెస్ టెస్టుకు సంబంధించిన స్కోర్లు అవి. ఇలాంటి వ్యక్తుల గురించి తెలుసుకోవడం భలేగా ఉంటుంది. వారి ఫిట్‌నెస్ శ్రద్ధకు ఎవరైనా దాసోహం కావాల్సిందే. మీకు ఏదైనా కష్టంగా అనిపించినప్పుడు ఇలాంటి వారి నుంచి స్ఫూర్తి పొందొచ్చు. మీరు అత్యుత్తమ దశలో ఉంటే.. విరాట్ లేదా రొనాల్డోలా మారాలని చెబుతుంటారు. వీరిద్దరూ క్రీడా రంగంలో నెలకొల్పిన ప్రమాణాలు అద్భుతం. వ్యక్తిగతంగా నేను రొనాల్డోను కలవలేదు. కానీ, చాలా ఏళ్లుగా అతడిని గమనిస్తూనే ఉన్నా. ఇక విరాట్ గురించి బాగా తెలుసు. వీరిద్దరిలో ఉండే కామన్ విషయం ఏంటంటే.. ఇప్పటి వరకూ వారు సాధించిన దానికి సంతోషపడరు. ఇంకా సాధించాల్సింది ఉందని భావిస్తారు. నేను కూడా అలాంటి మార్గంలోనే పయనించాలని ఆలోచనలు చేస్తుంటా. ఇవాళ ఏం జరిగిందనేది విరాట్, రొనాల్డో పట్టించుకోరు.. రేపటి కోసం ఎలా సిద్ధం కావాలనే దానిపైనే దృష్టిపెడతారు. ఇలా ఉండటం మనం మాట్లాడుకున్నంత సులువేం కాదు. సుదీర్ఘకాలంగా విజయవంతమైనా సరే.. మళ్లీ నూతన లక్ష్యం కోసం సిద్ధమవడం వారికే సాధ్యం" అని సునీల్ ఛెత్రీ వెల్లడించాడు. విరాట్ ఫిట్‌నెస్ టెస్టు స్కోరు ఎంత అనేది మాత్రం ఛెత్రీ షేర్ చేయలేదు.

## అత్యంత సంపన్న బోర్డు ఖాతాలో
# రూ.20,000 కోట్లు!


**ఢిల్లీ : ప్రపంచంలోనే అత్యంత సంపన్న క్రికెట్ బోర్డు బీసీసీఐ. మరి అది ఎంత రిచ్చో తెలిస్తే కళ్లు బైర్లు కమ్మాల్సిందే. బీసీసీఐ ఖాతాలో రూ. 20 వేల కోట్లకుపైగా నిధులు ఉన్నట్లు కథనాలు వస్తున్నాయి. మరీ ముఖ్యంగా గత ఐదేళ్లలో బోర్డు సంపద దాదాపు మూడు రెట్లు పెరిగినట్లు సమాచారం. అత్యంత విజయవంతమైన ఐపీఎల్‌తో బోర్డుకు భారీగా ఆదాయం వస్తోంది. అలాగే ఐసీసీ నుంచి అందే వాటాతోపాటు అంతర్జాతీయ, దేశవాళీ మ్యాచుల మీడియా హక్కుల నుంచి ఆదాయం అందుతోంది. బీసీసీఐ 2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను రూ. 1,623 కోట్ల మిగులు నమోదు చేసింది. ఇది అంతకుముందు ఏడాది రూ.1,167 కోట్లుగా ఉండేది.**




సెప్టెంబర్ 28న బీసీసీఐ ఏజీఎం జరగనుంది. ఈ క్రమంలో 2024 అకౌంట్స్‌కు సంబంధించిన స్టేట్‌మెంట్ వివరాలు బయటకొచ్చాయి. క్రీడా వర్గాల సమాచారం మేరకు.. బీసీసీఐ వద్ద 2019 నాటికి రూ.6 వేల కోట్లు మాత్రమే ఉండేవి. అయితే, గత ఐదేళ్లలో అదనంగా రూ.14,627 కోట్ల సంపదను సృష్టించింది. దీంతో మొత్తం రూ.20,686 కోట్లకు చేరింది. మరే ఇతర క్రికెట్ బోర్డు వద్ద కూడా ఇంత మొత్తం ఉండే అవకాశం లేదు.

"బీసీసీఐ సభ్యులకు కార్యదర్శి సమర్పించిన వివరాల ప్రకారం.. 2019లో రాష్ట్ర సంఘాలకు చెల్లించాల్సిన వాటితో కలిపి బ్యాంక్ బ్యాలెన్స్ అండ్ క్యాష్ రూ.6,059 కోట్లు ఉండేది. ఇప్పుడు ఆయా సంఘాలకు చెల్లించినది పోగా మిగులు రూ.20,686 కోట్లకు చేరింది. గత ఐదేళ్లలో రూ.14,627 కోట్ల సంపద అదనంగా వచ్చి చేరింది. ఒక్క గతేడాదే రూ.4,193 కోట్ల ఆదాయం వచ్చింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో బీసీసీఐ రూ. 1,200 కోట్లను మైదానాల్లో మౌలిక సదుపాయాల కోసం కేటాయించింది. ప్లాటినమ్ జూబ్లీ ఫండ్‌గా రూ. 350 కోట్లు, క్రికెట్ అభివృద్ధి కోసం రూ. 500 కోట్లు కేటాయించింది. రాష్ట్ర క్రికెట్ సంఘాలు రూ.1,990 కోట్లు అందుకొన్నాయి" అని క్రికెట్ వర్గాలు వెల్లడించాయి. ఈ వివరాలకు అధికారికంగా 28న జరిగే ఏజీఎంలో ఆమోదం తెలపడమే తరువాయి.

## వచ్చేశారు మళ్లీ..
### ఫైనల్లో సినర్‌తో అల్కరాస్ ఢీ




**ఢిల్లీ : ఒకప్పుడు ఏ టోర్నీ ఫైనల్లో చూసినా రోజర్ ఫెదరర్, రఫెల్ నాదలే ఉండేవాళ్లు.. ఇప్పుడు ఆ ఒరవడిని కొనసాగిస్తున్నారు యానిక్ సినర్, కార్లోస్ అల్కరాస్. ఫ్రెంచ్ ఓపెన్, వింబుల్డన్‌లో ఆఖరి పోరులో ఢీకొన్న ఈ టాప్-2 జంట.. యుఎస్ ఓపెన్లోనూ ట్రోఫీ కోసం తలపడబోతోంది. 25వ గ్రాండ్‌స్లామ్ టైటిల్ కోసం ఆశపడిన జకోవిచ్‌కు మరోసారి నిరాశ ఎదురైంది. సెమీస్‌లో అల్కరాస్ చేతిలో ఈ సెర్బియా యోధుడు పరాజయం చవిచూశాడు. మరో సెమీస్‌లో సినర్.. అలియాసిమెను ఓడించాడు.**

న్యూయార్క్ : యుఎస్ ఓపెన్ పురుషుల సింగిల్స్ ఫైనల్‌కు రంగం సిద్ధమైంది. టాప్ సీడ్ సినర్‌తో రెండో సీడ్ అల్కరాస్ అమీతుమీ తేల్చుకోబోతున్నాడు. సెమీస్‌లో అల్కరాస్ (స్పెయిన్) 6-4, 7-6 (7-4), 6-2తో ఏడో సీడ్ నొవాక్ జకోవిచ్ (సెర్బియా)ను ఓడించాడు. పూర్తి ఫిట్‌గా లేనట్టు కనిపించిన 38 ఏళ్ల జకోవిచ్ ఈ మ్యాచ్‌లో తన శైలిలో ఆడలేకపోయాడు. 22 ఏళ్ల అల్కరాస్ దూకుడు ప్రదర్శించి ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచాడు. ఇద్దరి మధ్య వయసు, ఫిట్‌నెస్ తేడా స్పష్టంగా కనిపించింది. తొలి సెట్ మొదటి గేమ్‌లోనే జకోవిచ్ సర్వీస్ బ్రేక్ అయింది. నొవాక్ పోరాడినా సెట్ మాత్రం అల్కరాస్‌కే దక్కింది. రెండో సెట్‌లో జకోవిచ్ మెడనొప్పితో ఇబ్బంది పడ్డాడు. వైద్యం తీసుకుని ఆటను కొనసాగించిన అతడు.. ఆరంభంలో 3-0తో ఆధిక్యంలో నిలిచాడు. అయినా అల్కరాస్ తగ్గలేదు. తర్వాతి మూడు గేమ్‌లను సొంతం చేసుకుని స్కోరు సమం చేశాడు. టైబ్రేకర్‌కు మళ్లిన ఈ సెట్ అల్కరాస్ సొంతమైంది. మూడో సెట్లో స్పెయిన్ స్టార్ మరింత దూకుడు పెంచగా.. నొవాక్ తడబడ్డాడు. ప్రత్యర్థి మెరుపు షాట్లకు అతడు బదులివ్వలేకపోయాడు. దీంతో 4-1తో నిలిచిన అల్కరాస్.. అదే జోరుతో సెట్‌తో పాటు మ్యాచ్‌ను సొంతం చేసుకున్నాడు. 30 అనవసర తప్పిదాలు, 5 డబుల్ ఫాల్ట్స్‌తో జకోవిచ్ మూల్యం చెల్లించుకున్నాడు. ఈ ఏడాది నాలుగు గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లోనూ నొవాక్.. సెమీఫైనల్లోనే వెనుదిరగడం గమనార్హం. "ప్రత్యర్థి శారీరక స్థాయికి తగ్గట్టు కదల్లేకపోతే ఎంతో అసహనంగా ఉంటుంది. ఇది వయసు వల్ల వచ్చిన మార్పు కావొచ్చు. వచ్చే ఏడాది కూడా సీజన్ మొత్తం ఆడాలని అనుకుంటున్నా. అది సాధ్యమవుతుందా లేదో చూడాలి" అని జకోవిచ్ అన్నాడు.

సినర్ గాయంతోనే..: ప్రపంచ నంబర్‌వన్ సినర్‌కు ఎదురేలేదు. సెమీస్‌లో ఈ ఇటలీ స్టార్ 6-1, 3-6, 6-3, 6-4తో ఆగర్ అలియాసిమె (కెనడా) పోరాటానికి తెరదించాడు. ఈ పోరులో సినర్ పొత్తి కడుపు కండరం నొప్పితో బాధపడ్డాడు. వైద్య విరామాలు కూడా తీసుకున్నాడు. తొలి సెట్‌ను తేలిగ్గా నెగ్గిన సినర్‌కు రెండో సెట్లో అలియాసిమె గట్టిపోటీ ఇచ్చాడు. మెరుపు సర్వీసులు చేసిన ఈ కెనడా కుర్రాడు.. 13 పాయింట్లతో 12 తానే సొంతం చేసుకున్నాడు. 117 కి.మీ వేగంతో సంధించిన ఏస్‌తో అతడు ఈ సెట్‌ను సాధించాడు. అతడి దూకుడు చూస్తే తర్వాతి సెట్లలోనూ సినర్‌కు అంత తేలికేం కాదని అనిపించింది. కానీ నొప్పిని భరిస్తూనే సినర్ జోరుగా ఆడాడు. పదకొండు విన్నర్లు కొట్టి మూడో సెట్‌ను కైవసం చేసుకున్నాడు.

## అవన్నీ కట్టుకథలే.. వారి స్నేహానికి
# నేనే ప్రత్యక్ష సాక్షిని: యుద్ధజీత్ దత్తా

**ఢిల్లీ : భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీపై పరోక్షంగా 'హుక్కా' కామెంట్లు చేసిన ఇర్ఫాన్ పఠాన్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. యువరాజ్ సింగ్ తండ్రి యోగ్‌రాజ్ కూడా ధోనీ, విరాట్‌పై తన అక్కసు వెళ్లగక్కిన సంగతి తెలిసిందే. యోగ్‌రాజ్‌కు ఇప్పుడు ఇర్ఫాన్ తోడయ్యాడంటూ నెట్టింట కామెంట్లు వచ్చాయి. అయితే, ధోనీతో ఇర్ఫాన్ పఠాన్‌కు మంచి దోస్తీ ఉందని మాజీ మేనేజర్ ఒకరు సోషల్ మీడియాలో పోస్టు పెట్టడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.**




"ఇర్ఫాన్ పఠాన్, ఎంఎస్ ధోనీ స్నేహాన్ని నేను ప్రత్యక్షంగా చూశా. అలాంటి అదృష్టం నాకు దక్కింది. కొన్నేళ్ల కిందట ధోనీతోపాటు ఇతర క్రికెటర్ల యాడ్స్‌కు పనిచేశా. పెప్సీ షూటింగ్ సమయంలో ఇర్ఫాన్, ధోనీతో కలిసి నేను ఒకే వ్యాన్‌లో తిరిగాను. ఆ తర్వాత నాకు వారిద్దరూ సంతకాలు చేసిన బ్యాట్లను గిఫ్ట్‌గా ఇచ్చారు. ఆ బ్యాట్లపై వారిద్దరూ ఆటోగ్రాఫ్‌తోపాటు తమ స్నేహం గురించి కూడా కొన్ని లైన్లు రాశారు. ఇది తమ ఇద్దరి మధ్య అనుబంధానికి సంబంధించి గుర్తుగా ఉంచుకోమన్నారు. ఇప్పటికీ ఆ బ్యాట్లు నాతోనే ఉన్నాయి. ఇప్పుడు ప్రచారం అవుతోన్న వార్తలను చూస్తే నాకు గత రోజులు గుర్తుకొచ్చాయి. అందుకే, నిజం కంటే ఇలాంటి కట్టుకథలే త్వరగా సంచలనమవుతాయి" అని మాజీ మేనేజర్ యుద్ధజీత్ దత్తా తెలిపారు. ధోనీకి ఒకప్పుడు మేనేజర్‌గా పనిచేసినట్లు చెప్పుకొచ్చాడు.







# బిగ్ బాస్ సీజన్-9 ప్రారంభం...

- హౌస్ లోకి వెళ్లిన కంటెస్టెంట్స్ వీళ్లే!
- అట్టహాసంగా ప్రారంభమైన బిగ్ బాస్ తెలుగు సీజన్ 9
- 'అగ్నిపరీక్ష' థీమ్‌తో హోస్ట్‌గా మరోసారి అక్కినేని నాగార్జున
- ఈసారి సెలబ్రిటీలతో తలపడనున్న ఆరుగురు సామాన్యులు
- హౌస్‌లోకి అడుగుపెట్టిన మొత్తం 15 మంది కంటెస్టెంట్లు
- సరికొత్త 'డబుల్ హౌస్' ఫార్మాట్‌తో రెట్టింపు వినోదం
- జియో హాట్‌స్టార్‌లో అందుబాటులో 24/7 లైవ్ స్ట్రీమింగ్

తెలుగు టెలివిజన్ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న రియాలిటీ షో 'బిగ్ బాస్ తెలుగు' తొమ్మిదో సీజన్ ఆదివారం నాడు అట్టహాసంగా ప్రారంభమైంది. కింగ్ నాగార్జున తనదైన శైలిలో హోస్ట్‌గా వ్యవహరిస్తూ షోను గ్రాండ్‌గా లాంచ్ చేశారు. ఈసారి 'అగ్నిపరీక్ష' అనే థీమ్‌తో పాటు, సెలబ్రిటీలతో సామాన్యులను పోటీకి దించి నిర్వాహకులు షోపై అంచనాలను భారీగా పెంచేశారు. ఈ సీజన్‌లో మొత్తం 15 మంది పోటీదారులు టైటిల్ కోసం తలపడనున్నారు. వీరిలో 9 మంది సినీ, బుల్లితెర ప్రముఖులు ఉండగా, ఆరుగురు సామాన్యులు వారికి గట్టి పోటీ ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. సెలబ్రిటీల జాబితాలో తనూజ పుట్టస్వామి, ఇమానుయేల్, ఫ్లోరా సైనీ, శ్రేష్టి వర్మ, రీతూ చౌదరి, భరణి, సంజనా గల్రానీ, సుమన్ శెట్టి, రాము రాథోడ్ ఉన్నారు. ఇక ఈ సీజన్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సామాన్యులను 'అగ్నిపరీక్ష' అనే ప్రీ-షో ద్వారా ఎంపిక చేశారు. ఈ ప్రక్రియలో ఎంపికైన కల్యాణ్ పడాల, హరిత హరీష్, ప్రియా శెట్టి, శ్రీజ దమ్ము, డెమన్ పవన్, మర్యాద మనీష్ అనే ఆరుగురు సామాన్యులు బిగ్ బాస్ హౌస్‌లోకి అడుగుపెట్టారు. దీంతో ఈసారి ఆట మరింత రసవత్తరంగా మారనుంది. గత సీజన్లకు భిన్నంగా ఈసారి 'డబుల్ హౌస్' అనే కొత్త కాన్సెప్ట్‌ను నిర్వాహకులు ప్రవేశపెట్టారు. ఇది ప్రేక్షకులకు రెట్టింపు వినోదాన్ని పంచుతుందని చెబుతున్నారు. స్టార్ మా ఛానెల్‌తో పాటు, జియో హాట్‌స్టార్ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లో ఈ షో ప్రసారం కానుంది. షోను 24 గంటల పాటు వీక్షించాలనుకునే వారి కోసం జియో హాట్‌స్టార్‌లో రాత్రి 10:20 గంటల నుంచి లైవ్ స్ట్రీమింగ్ అందుబాటులో ఉంటుందని ప్రకటించారు. సరికొత్త టాస్క్‌లు, నాటకీయ పరిణామాలతో ఈ సీజన్ ప్రేక్షకులను ఎలా అలరిస్తుందో వేచి చూడాలి.





# భాగ్యనగరిలో.. చిరు చిందేస్తే!

మెగా అభిమానులంతా ఆతృతగా ఎదురు చూస్తున్న సినిమా 'మన శంకర వరప్రసాద్‌గారు'. చిరంజీవి కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రం ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్నది. ప్రస్తుతం చిరంజీవి, నయనతార, ఇతర తారాగణంపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. సోమవారం నుంచి చిరంజీవి, నయనతారలపై ఓ పాటను హైదరాబాద్‌లో చిత్రీకరిస్తున్నట్టు ఆదివారం ఓ ప్రకటన ద్వారా మేకర్స్ తెలియజేశారు. విజయ్ పోలంకి కొరియోగ్రఫీ అందిస్తున్న ఈ పాటను స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ సిసిరోలియో మంచి మాస్ బీట్‌తో స్వరపరిచారని, ఈ పాట సినిమాకే హైలైట్ కానున్నదని మేకర్స్ తెలియజేశారు. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా విడుదల కానున్న ఈ చిత్రానికి రచన: ఎస్.కృష్ణ, జి.ఆది నారాయణ, కెమెరా: సమీర్‌రెడ్డి, సమర్పణ: అర్చన, నిర్మాతలు: సాహు గారపాటి, సుస్మిత కొణిదెల, నిర్మాణం: షైన్ స్క్రీన్స్ అండ్ గోల్డ్ బాక్స్ ఎంటైర్టెన్మెంట్స్.





# త్వరలోనే ఫన్ అప్డేట్..

మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న 'మాస్ జాతర' సినిమా విడుదల వాయిదా పడింది. ఆగస్టులో రావాల్సిన ఈ మాసాలా ఎంటర్టైనర్, పోస్ట్‌ప్రొడక్షన్ పనుల కారణంగా ఇప్పుడు అక్టోబర్ 31న విడుదల కానుంది. బ్లాక్‌బస్టర్ ధమాకా తర్వాత రవితేజ, -శ్రీలీల జంటగా నటిస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఉన్నాయి. ఇక ఈ చిత్ర సెట్స్‌లో హీరోయిన్ శ్రీలీల ఒక క్యూట్ వీడియో షేర్ చేసింది. అందులో ఆమె మేకతో ఫన్నీ ఇంటరాక్షన్ చేస్తూ, ఏప్రిల్ తర్వాత ఏమి వస్తుంది? అని అడిగితే, మేక ఇచ్చిన సమాధానం అందరికీ నవ్వు తెప్పించింది. ఈ సీన్ "ఆ ఒక్కటీ అడక్కు'లో రాజేంద్రప్రసాద్ చేసిన ఐకానిక్ సీన్‌ను గుర్తు తెప్పించింది. అంతేకాదు సినిమా నుంచి త్వరలోనే ఫన్ అప్డేట్ ఇస్తానని శ్రీలీల ప్రామిస్ చేసింది. ప్రస్తుతం ఈ వీడియో ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అవుతోంది. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం, సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై నాగ వంశీ నిర్మిస్తున్నారు.

# సామాజిక స్వభావమే 'ఘాటీ'

## చిత్ర కథా రచయిత చింతకింది శ్రీనివాసరావు

'సామాజిక స్వభావంలో మార్పు వస్తేనే ప్రజా సమూహం ప్రగతిపథంలో పయనిస్తుంది. మనిషి కేంద్రంగా నడిచే సమాజం మానవత్వంతో వ్యవహరించినప్పుడే సత్ఫలితాలు లభిస్తాయి. తూర్పు కొండల్లో సాగుతున్న గంజాయి సేద్యాన్ని సామాజిక సమస్యగా భావించాల్సిన అవసరం ఉంది. ఆ రకమైన దృక్కోణాన్ని సమాజానికి అందించే ప్రయత్నం మా ఈ 'ఘాటీ' చిత్రం ద్వారా చేశాం. సుప్రసిద్ధ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి తన ప్రతిభ, మేధా శక్తితో చిత్రాన్ని తూర్పు కనుమల స్థాయికి తీసుకెళ్లారు. చిత్ర కథానాయిక అనుష్క, కథానాయకుడు విక్రమ్ ప్రభు గంజాయి సమస్యను కళ్లకు కట్టినట్లుగా తమ అభినయంతో వెల్లడించారు. సాహితీ రంగంలో రచయితగా కొనసాగుతున్న నన్ను 'అరేబియా కడలి' వెబ్ సిరీస్ ద్వారా తెలుగు తెరకు క్రిష్ పరిచయం చేశారు.అంతేకాదు ఆ సిరీస్‌లో ముఖలింగం అనే ప్రధాన పాత్ర ద్వారా నన్ను నటుడిగా చేశారు. ఇప్పుడు 'ఘాటీ' చిత్ర కథకుడుగా వెండితెరకు చేరువ చేశారు. ఇందుకుగాను క్రిష్ జాగర్లమూడికి హృదయ పూర్వక కృతజ్ఞతలు. ఈ నెల ఐదోతేదీన విడుదలైన 'ఘాటీ' సినిమాకు ప్రేక్షకుల ఆదరణ బాగా ఉండటం ఎంతో సంతోషానిస్తోంది. భవిష్యత్తులో మరిన్ని మంచి కథలు రాయటానికి దోహదపడుతోంది. స్థానికతతో ఉన్న సినిమాలకూ, సామాజిక రుగ్మతలపై తీసిన సినిమాలు ఇటీవలకాలంలో మంచి ప్రజా దరణ పొందుతున్నాయి. గంజాయి వికృత రూపాలను ఈ సినిమా ద్వారా మేము సమాజం మందుకు తెచ్చాం. యువత సన్మార్గంలో పయనించటానికి ఈ సినిమా దోహదపడుతుందనే నమ్మకం ప్రేక్షకుల నుంచి వస్తున్న ఆదరణ ద్వారా నిజమైంది. ఆంధ్రా, ఒరిస్సా బోర్డర్‌లో శీలవతి గంజాయి రకం పెరుగుతుంది. దీనికి ప్రపంచ వ్యాప్తంగా చాలా డిమాండ్ ఉంది. వేల కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుంటుంది. దానికోసం ఒక వ్యవస్థ పని చేస్తుంటుంది. గంజాయి బస్తాలను మోయడానికి కొంతమంది కూలీలు ఉంటారు. ఇతంతా ప్రపంచానికి చూపించేందుకే ఈ కథను క్రిష్‌కు చెప్పా. క్రిష్ ఎంతో అద్భుతంగా ఈ సినిమాను తెరకెక్కించారు. భవిష్యత్తులో మరిన్ని సమాజ హితమైన కథలతో సినిమాలు వచ్చేందుకు నా వంతుగా కృషిచేస్తా' అని ప్రఖ్యాత రచయిత, ఘాటీ సినిమా కథకుడు చింతకింది శ్రీనివాసరావు అభిప్రాయపడ్డారు. కళింగాంధ్ర కథా బలాన్ని ప్రపంచానికి తెలియజేసిన చింతకింది రచనలు సాహితీ రంగంలో స్ఫూర్తిదాయకంగా నిలిచాయి. 'మున్నీటి గీతలు' వంటి ఆయన రచనలు సామాజిక మార్పు కోసం పరితపించాయి. తాజాగా చింతకింది రాసిన కథ-ఘాటీ చిత్రంగా ఒకనొక సామాజిక సమస్యను తెలుగు సినిమా తెరమీదకు తీసుకొచ్చింది. శుక్రవారం విడుదలైన ఈ సినిమాతో గంజాయి మహమ్మారిపై చర్చలు పెద్దఎత్తున కొనసాగుతున్నాయి. అవన్నీ ఫలవంతం కావాలని మనమంతా కోరుకుందాం.









# బాలీవుడ్‌లో లక్కీ ఆఫర్

ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమాతో తెలుగు ప్రేక్షకు లకు పరిచయమైన మీనాక్షి చౌదరి తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్‌గా మారింది. మీనాక్షి చౌదరికి మంచి హిట్ దక్కింది తెలుగులో ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమతో కెరీర్లోనే బిగ్గెస్ట్ హిట్ పొందింది. ఇక ఇప్పుడు నాగచైతన్యతో ఒక సినిమా, నవీన్ పోలిశెట్టితో మరో సినిమా చేస్తోంది. ఈ రెండు సినిమాలు కాకుండా మరో బడా తెలుగు సినిమా కూడా చర్చల దశలో ఉంది. ఆమె పాపులారిటీని చూసి బాలీవుడ్ మేకర్స్ కూడా ఆమెకి అవకాశాలు ఇస్తున్నారు. వెతకబోయిన తీగ కాలికి తగిలినట్లు ఇప్పుడు ఏకంగా 'ఫోర్స్ 3' మేకర్సే ఆమెను వెతు క్కుంటూ వచ్చి ఛాన్స్ ఇవ్వడం మామూలు విషయం కాదని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. తాజాగా జాన్ అబ్రహం హీరో సరసన ఆమెకి ఆఫర్ వచ్చిందిట. 50 ప్లస్ జాన్ అబ్రహంతో ఈ భామ నటించ నుంది అన్నమాట. ఈ దెబ్బతో బాలీవుడ్లో సెటిల్ అయిపోవాలని అమ్మడు అప్పుడే ప్లాన్ వేసేస్తోందట. విపుల్ అమృత్లాల్ షా, జాన్ అబ్రహం కలిసి నిర్మిస్తోన్న ఈ చిత్రానికి నిషికాంత్ కామత్ దర్శకత్వం వహిస్తు న్నాడు. ఆమె పుట్టింది, పెరిగింది అంతా నార్త్ ఇండి యాలోనే. కానీ పేరు, అవకాశాలు వచ్చింది మాత్రం సౌత్‌లో. కాబట్టి ఇప్పుడు నార్త్ భామగా బాలీవుడ్‌లో కూడా అడుగుపెడుతోంది.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339